

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 9, జూన్ 2026 16 పేజీలు



భారమవుతోన్న శ్వాస

ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ ఉద్గారాలతో ప్రజలు, కార్మికుల్లో ఆందోళన

సీహెచ్‌పీ, ఓసీపీ-3 కార్మికులకు తలనొప్పి, వాంతుల సమస్యలు

గోదావరిఖని, ఎఫ్‌సీఐ, కాలనీ, వీర్లపల్లి, లక్ష్మీపురం వాసుల ఆవేదన

గాలి కాలుష్యంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్

ప్రజారోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

చోద్యం చూస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులు

గోదావరిఖని, ప్రభాత వార్త: రామగుండంలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) ప్లాంట్ నుంచి వెలువడుతున్న వాయు ఉద్గారాలు స్థానిక ప్రజలు, కార్మికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా సీహెచ్‌పీ, ఓసీపీ-3 ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, అలాగే ప్లాంట్ పరిసర ప్రాంతాలైన గోదావరిఖని, ఎఫ్‌సీఐ కాలనీ, వీర్లపల్లి, లక్ష్మీపురం తదితర జనావాసాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కార్మికుల కథనం ప్రకారం, ప్లాంట్ వైపు నుంచి వచ్చే గాలితో తరచూ తలనొప్పి, వికారం, కళ్లలో మంట, వాంతుల వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.

2లో



ప్రజాపాలన.. అస్తవ్యస్తం

మల్కపేటలో గాడి తప్పిన పాలన

పేరుకుపోయిన చెత్త చెదారం

కుంపు కొడుతున్న కాలనీలు

అధికారులను నిలదీసిన ప్రజలు



2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ప్రజా పాలన గాడి తప్పింది. కనీస సౌకర్యాలు ప్రజలకు కల్పించాల్సిన పాలకులు, అధికారులు పట్టించు కోకపోవడంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. పారిశుద్ధం, మురికి కాలువల శుభ్రత, మురుగు నీరు అంతా రోడ్డుపై కి రావడంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మల్కపే ట్రగామంలో గత మూడు నెలలుగా పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించకపోవడం, పేరుకపోయిన మురుగునీటితో కాలనీలు కంపు కుండడంతో అధికారులపై గ్రామస్తులు అగ్రహించారు.



హరీష్‌రావు ఆరోపణలకు మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్

పదేళ్ల పాలనపై సమాధానం చెప్పాలని బీఆర్ఎస్‌కు సవాల్

వేల కోట్ల నష్టానికి కారణం గత ప్రభుత్వ విధానాలేనని విమర్శ

రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ స్పష్టీకరణ

సింగరేణి అక్రమాలపై విచారణకు సిద్ధమని ప్రకటన

బీఆర్ఎస్‌వి దిగజారుడు రాజకీయాలు



భారమవుతోన్న ఊపిరి..!

ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ ఉద్గారాలతో ప్రజలు, కార్మికుల్లో ఆందోళన

సీహెచ్‌పీ, ఓసీపీ-3 కార్మికులకు తలనొప్పి, వాంతుల సమస్యలు

గోదావరిఖని, ఎఫ్‌సీఐ, కాలనీ, వీర్లపల్లి, లక్ష్మీపురం వాసుల ఆవేదన

గాలి కాలుష్యంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్

ప్రజారోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



చోద్యం చూస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులు

గోదావరిఖని, ప్రభాత వార్త: రామగుండంలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) ప్లాంట్ నుంచి వెలువడుతున్న వాయు ఉద్గారాలు స్థానిక ప్రజలు, కార్మికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా సీహెచ్‌పీ, ఓసీపీ-3 ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, అలాగే ప్లాంట్ పరిసర ప్రాంతాలైన గోదావరిఖని, ఎఫ్‌సీఐ కాలనీ, వీర్లపల్లి, లక్ష్మీపురం తదితర జనావాసాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కార్మికుల కథనం ప్రకారం, ప్లాంట్ వైపు నుంచి వచ్చే గాలితో తరచూ తలనొప్పి, వికారం, కళ్లలో మంట, వాంతుల వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో లేదా గాలి దిశ మారిన సందర్భాల్లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటోందని వారు చెబుతున్నారు. విధుల్లో ఉండగానే అస్వస్థతకు గురవుతున్నామని, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ప్లాంట్ చుట్టుపక్కల నివసించే ప్రజలు కూడా ఇదే తరహా ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వీర్లపల్లి, లక్ష్మీపురం, ఎఫ్‌సీఐ కాలనీ ప్రాంతాల్లో అప్పుడప్పుడు దుర్వాసనతో కూడిన గాలి వ్యాపిస్తోందని, చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. పరిశ్రమల అభివృద్ధి అవసరమే అయినప్పటికీ, ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీ పడకూడదని వారు అభిప్రాయపడుతున్నారు.గతంలో కూడా ప్లాంట్ నుంచి అమ్మోనియా ఉద్గారాలపై ఫిర్యాదులు నమోదయ్యాయి. కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తడంతో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్‌పీసీబీ) పరిశీలనలు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అమ్మోనియా ఉద్గారాలను నియంత్రించడంలో లోపాలు ఉన్నాయని ఆరోపణలు రావడంతో సంస్థకు నోటీసులు కూడా జారీ అయ్యాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు మాట్లాడుతూ పరిశ్రమ నిర్వహణలో అత్యాధునిక భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచిస్తున్నారు. గాలి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఫలితాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. అలాగే ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.కార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, ఉద్యోగుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, గాలి కాలుష్యంపై స్వతంత్ర నిపుణులతో అధ్యయనం నిర్వహించాలని కోరారు. ప్లాంట్‌లోని ఉద్గార నియంత్రణ వ్యవస్థలు సమర్థంగా పనిచేస్తున్నాయా లేదా అనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించాలని వారు సూచించారు.మరోవైపు ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థ పలు సందర్భాల్లో పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నామని, ఉద్గారాల పర్యవేక్షణకు ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేశామని పేర్కొంది. సంస్థ పర్యావరణ అనుమతుల నివేదికల ప్రకారం అమ్మోనియా, యూరియా ధూళి తదితర ఉద్గారాలను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థలు అమల్లో ఉన్నట్లు వెల్లడించింది. అయితే ప్రజలు, కార్మికులు వ్యక్తం చేస్తున్న తాజా ఆందోళనల నేపథ్యంలో సంబంధిత శాఖలు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పరిశ్రమ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, గోదావరిఖని పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.



బి ఆర్ ఎస్ దిగజారుడు రాజకీయాలు

హరీష్‌రావు ఆరోపణలకు మంత్రి శ్రీధర్‌బాబు సంయుక్త కౌంటం

పదేళ్ల పాలనపై ముందు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్‌కు సవాల్

వేల కోట్ల నష్టానికి కారణం గత ప్రభుత్వ విధానాలేనని విమర్శ

రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ స్పష్టీకరణ

సింగరేణి అక్రమాలపై విచారణకు సిద్ధమని ప్రకటన

గోదావరిఖని ,ప్రభాతవార్త: రైతులు, సింగరేణి అంశాలపై మాజీ మంత్రి హరీష్‌రావు చేస్తున్న విమర్శలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచిస్తూ, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన తప్పిదాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని వ్యాఖ్యానించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందిస్తూ ధాన్యం కొనుగోళ్లు నిర్వహిస్తోందని తెలిపారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతులకు మరింత నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యంగానే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై జరుగుతున్న ప్రచారం అసత్యమని స్పష్టం చేశారు.హరీష్‌రావు విమర్శలకు ప్రతిస్పందిస్తూ, 2014 మరియు 2018 ఎన్నికల మేనిఫెస్టోల్లో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో బీఆర్ఎస్ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మిక క్వార్టర్లు, కొత్త గనుల ప్రారంభం, డిపెండెంట్ ఉద్యోగాల సమస్యలు, సంక్షేమ హామీలు ఎందుకు అమలు కాలేదో వివరించాలని ప్రశ్నించారు.సింగరేణి విషయంలో గత ప్రభుత్వ నిర్ణయాల వల్లే సంస్థకు భారీ నష్టం వాటిల్లిందని ఆరోపించారు. బొగ్గు గనుల వేలం ప్రక్రియలో సింగరేణికి అన్యాయం జరిగిందని, కీలక బొగ్గు బ్లాకులు కోల్పోవడం వల్ల సంస్థ భవిష్యత్తు ఆదాయానికి దెబ్బ తగిలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలు కూడా సింగరేణిపై భారంగా మారాయని విమర్శించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి పెంపు, ప్రమాద బీమా, కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా, సోలార్ మరియు థర్మల్ ప్రాజెక్టుల విస్తరణ వంటి నిర్ణయాలను గుర్తు చేశారు.అవసరమైతే 2014 నుంచి సింగరేణిలో జరిగిన అన్ని అక్రమాలపై సమగ్ర విచారణకు సిద్ధంగా ఉన్నామని శ్రీధర్‌బాబు, మక్కాన్‌సింగ్ స్పష్టం చేశారు. రైతులు, కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేయడం బాధ్యతాయుత నాయకత్వానికి తగదని వ్యాఖ్యానించారు.

అయోమయంలో మాస్టర్ ప్లాన్...!

దేవస్థానం అభివృద్ధి పనులపై స్పష్టతనివ్వని కాంప్లెక్స్ నిర్వాహకులు..

గర్భాలయంపై దృష్టి..శుభానంద దేవి, సరస్వతి ఆలయాల మాటేంటి..?

ఆలయ పరిధిలోని ఇండ్ల యజమానులకు టెన్షన్..

ప్రత్యామ్నాయం చూపాలంటున్న టెండర్‌దారులు...

మహదేవపూర్, జూన్ 8, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో దక్షిణ కాశీగా పిలువబడు తున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానా నికి, 198 కోట్ల వ్యయంతో రాతి నిర్మాణ పనులు చేపడుతుండగా, దేవస్థానం అభివృద్ధి కోసం రూపొందించే మాస్టర్ ప్లాన్‌లో అయోమయం నెలకొంది. ఈనెల 17న దేవస్థానం నిర్మాణానికి ముహర్తం ఖరారైన నేపథ్యంలో దేవస్థానం అభివృద్ధిపై ఆ శాఖ అధికారులు స్పష్టత నివ్వడంలో విఫలమయ్యారనే వాదనలు వినిపిస్తున్నాయి.

పునరుద్ధరణతో నష్టపోనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహకులు...

దేవస్థానం నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో దేవస్థానం పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లు తొలగించనుండగా హోటళ్లు, కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, ఆట బొమ్మలు, పూలు కొబ్బరికాయల దుకాణా ల నిర్వాహకులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నందున ప్రత్యా మ్నాయం చూపాలని కోరుతున్నారు. ప్రతి ఏటా దేవస్థానానికి పలు దుకాణాల టెండర్ల ద్వారా లక్షల రూపాయల ఆదాయం సమకూరు తుండగా, లక్షలు వెచ్చించి టెండర్లు దక్కించుకున్న నిర్వాహకులు తీవ్రంగా నష్టపోతామని వాపోతున్నారు. ఆది ముక్తీశ్వరాలయంలో బాలాలయం ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తారనే సమాచారంతో టెండర్ నిర్వాహకులకు అయోమయం నెలకొంది.

గర్భాలయంపైనే దృష్టి.. శుభానంద దేవి, సరస్వతి ఆలయాల మాటేంటి...?

ప్రస్తుతం గర్భాయంతో పాటు ఉప ఆలయాల తొలగింపు ప్రక్రియ జరుగనుంది. దీంతో దేవస్థానం అధికారులు శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం గర్భాలయంపైనే ప్రత్యేక దృష్టి సారించి, ఉప ఆలయాలైన శ్రీ సరస్వతి అమ్మవారి, శ్రీ శుభానంద దేవి ఆలయాలపై పట్టింపు లేనట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.



ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రాకుండా చూడండి

మైనింగ్ శాఖ ప్రొఫైల్ సిద్ధం చేయాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఎలాంటి ఆటంకాలు లేకుండా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల నిర్మాణంతో పాటు జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు కూడా ఇసుక కొరత తలెత్తకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక సరఫరా ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మైనింగ్ శాఖ సమగ్ర ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) రూపొందించి సమర్పించాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువులు, కాలువల్లో పూడిక తొలగింపు (డీసిల్టేషన్) పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలని ఆదేశించారు. సమావేశంలో ఇసుక నిర్వహణ, సరఫరా, పూడిక తొలగింపు తదితర ఐదు కీలక అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసాచారి, సీపీఓ రాందత్తారెడ్డి, మైనింగ్ శాఖ ఏడి వెంకటరెడ్డి,డీపీఓ జగదీశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన.. అస్తవ్యస్తం

మల్కపేటలో గాడి తప్పిన పాలన

పేరుకుపోయిన చెత్త చెదారం

కుంపు కొడుతున్న కాలనీలు

అధికారులను నిలదీసిన ప్రజలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ప్రజా పాలన గాడి తప్పింది. కనీస సౌకర్యాలు ప్రజలకు కల్పించాల్సిన పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. పారిశుద్ధం, మురికి కాలువల శుభ్రత, మురుగు నీరు అంతా రోడ్డుపై కి రావడంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మల్కపేటగ్రామంలో గత మూడు నెలలుగా పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించకపోవడం, పేరుకుపోయిన మురుగునీటితో కాలనీలు కంపు కుండడంతో అధికారులపై గ్రామస్తులు అగ్రహించారు. మల్కపేటలో ప్రజాపాలన ప్రభుత్వంలో 99రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించగా అధికారులను ప్రశ్నలతో హోరెత్తించారు. కాలనీల పరిశీలనకు వెళ్లిన గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారులను నిలదీశారు. కాలనీల్లో చెత్త చెదారంతో అవస్థలు పడుతున్నామని, ఏవ్వరు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. చిన్నపాటి వర్షానికే రోడ్లపై మురుగు నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. కాలనీలలోని సమస్యలు అధికారులకు పట్టవుకానీ అభివృద్ధి పేరిట ఇదిచేశాం, అదిచేశాం అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. క్షేత్రస్థాయిలో ఉండి వెంటనే సమస్యలు పరిష్కారించాలని లేదంటే గ్రామానికి వచ్చే అధికారులను అడ్డుకుంటామని అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసమస్యలను పట్టించుకోని అధికారులపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిస్తే చివరకు కూలేశ్వరం అయింది

అబద్ధాలు చెప్పడంలో దిట్ట కేసీఆర్ కుటుంబం
అబద్ధాలను పదే పదే చెప్పి నిజం చేసే దిశగా హరీష్ వ్యవహారం
రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత బిఆర్ స్‌కు లేదు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి
ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి, ప్రభాతవార్త: కేసీఆర్ తానే ఇంజనీర్‌గా, హరీష్ రావు అసిస్టెంట్ ఇంజనీర్‌గా వ్యవహరించి 1 లక్ష కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేసి ప్రపంచంలోనే 8వ వింతగా చెప్పుకుంటూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే అది చివరికి కూలేశ్వరం అయిందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఘాటుగా విమర్శించారు. లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన ఈ ప్రాజెక్టుతో పెద్దపల్లి జిల్లాలోని గోదావరి సమీప ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించకుండా గజ్వేల్ నియోజక వర్గానికి తరలించుకున్నారని ఆరోపించారు. అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్ కుటుంబం దిట్ట అని, సీనియర్ శాసనసభ్యుడిగా ఉన్న హరీష్ రావు మాట్లాడే మాటలన్నీ అబద్ధాలే అని, నిన్న ఆదివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆరఎస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అబద్ధాలను పదే పదే చెప్పి నిజం చేసే దిశగా హరీష్ రావు వ్యవహరిస్తున్నారని, వారి కల్లబొల్లి మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత బిఆరఎస్ నాయకులకు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బిఆరఎస్ నాయకులు ప్రెస్టేషన్ ఫీల్ అవుతున్నారని, గతంలో అధికారంలో ఉన్న బిఆరఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయకుండా రైతన్నలను బ్యాంకులో డిఫాల్టర్లుగా మిగిల్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నలకు వరంగల్ డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో 2ల రుణమాఫీ చేసి రైతన్నలకు అండగా నిలబడ్డామని గుర్తు చేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఊరే అన్న బిఆరఎస్ పార్టీ వారు రైతు సంక్షేమం గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ యాసంగి సీజన్లో కేంద్ర ప్రభుత్వం 51 లక్షల టన్నుల కొనుగోలుకు అనుమతులు ఇస్తే మా ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 70 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యాన్ని కొనుగోలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ సీజన్లో రాష్ట్రంలో మొక్కజొన్న పంట అధికంగా పండినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అనుమతులు ఇవ్వకపోయినా తమ ప్రభుత్వం సుమారు 3500 కోట్ల బడ్జెట్ కేటాయించి మక్కలను కొనుగోలు చేసిందని, ఆ డబ్బులు కూడా రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఇవన్నీ హరీష్ రావుకు కనబడటం లేదా అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా ఉంటుందని, బిఆరఎస్ పార్టీ లాగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయదని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు పండించిన పంటలో గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని, అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి 2 రోజుల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని వివరించారు. బిఆరఎస్ హయంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు 10 కిలోల వరకు కోతలు విధించి వారి నడ్డి విరిచారని గుర్తు చేశారు. హరీష్ రావు ధాన్యపు కొనుగోళ్లపై మరియు మంత్రుల పర్యటనలపై అబద్ధాలు మాట్లాడుతున్నారని, గత కొన్ని రోజుల క్రితమే పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దకలవల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తామందరూ కలిసి సందర్శించి సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ హయంలో కట్టిన ఎల్లంపల్లి ప్రాజెక్టు గానీ, జూరాల ప్రాజెక్టు గానీ, కడెం ప్రాజెక్టు గానీ ఇప్పటి వరకు చెక్కు చెదరకుండా ఉన్నాయని, ఇవి కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు అబద్ధాల మాటలు మానుకోవాలని, నూటికి నూరు శాతం మళ్ళీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని, రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు కూర మల్లారెడ్డి, మినుపాల ప్రకాష్ రావు, మాజీ జడ్పీటీసీ గోపగాని సారయ్య గౌడ్, కౌన్సిలర్స్ మొలుగూరి కమల్, కొమ్ము సుధాకర్, ఎం ఎన్ నదీమ్, సయ్యద్ మస్రత్, సర్పంచ్ ఊరగొండ కుమార్, నియోజక వర్గ ఇంచార్జి ముత్యాల నరేష్, చిన్ ప్రెసిడెంట్ భూషణవేన సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో మంగళసూత్రాన్ని లాక్కెళ్లిన ఇద్దరు దొంగల అరెస్ట్

- 24గంటల్లోనే అరెస్ట్ చేసి, దొంగిలించిన సొమ్మును స్వాధీనం చేసుకున్న వేములవాడ పోలీసులు
- అరెస్ట్ వివరాలను వెల్లడించిన వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని ఎస్ఆర్ఆర్ పార్కింగ్ ప్రాంతంలో మహిళ మెడలో నుంచి బంగారు మంగళ సూత్రాన్ని లాక్కెళ్లిన ఇద్దరు దొంగలను వేములవాడ టౌన్ పోలీసులు 24గంటల వ్యవధిలోనే పట్టుకొని అరెస్ట్ చేశారు. న్యాల్కల్ గ్రామానికి చెందిన మామూళ్ల నవనీత తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం వేములవాడకు సోమవారం వచ్చారు. ఎస్ఆర్ఆర్ పార్కింగ్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్న సమయంలో తెల్లవారు జామున 4గంటల నుంచి 4:30గంటల మధ్య ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కునేందుకు ప్రయత్నించారు. బాధితురాలు ప్రతిఘటించిన, నిందితులు ఆమె మెడను పట్టుకొనినోటీని చేతులతో మూసివేసి ఊపిరి ఆడకుండా చేసి, మంగళ సూత్రాన్ని బలవంతంగా లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా



వారు నేరాన్ని అంగీకరించారు. ఈ కేసులో దుబ్బాక మండలంకు చెందిన అకమ్మ అశోక్, పంజా చందులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. వారి వద్ద నుంచి సిద్దిపేటలో దొంగిలించిన హీరో హోండా స్ప్లెండర్ (ఎపి28బిపి 3135), 20.120 గ్రాముల బంగారు మంగళసూత్రం స్వాధీనం చేసుకొని, కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ రాంమోహన్, పిసిలు గోపాల్, పంతులు, బ్లూకోల్ట్ పిసి సంపత్‌లను ఆయన అభినందించారు.

నేరాలు-దారుణాలు

పెద్దపల్లిలో గంజాయి తరలిస్తున్న మహిళ అరెస్ట్

రెండు లక్షల విలువైన 4.05 కిలోల గంజాయి స్వాధీనం
మహారాష్ట్ర నిందితురాలిని పట్టుకున్న పెద్దపల్లి టౌన్ పోలీసులు
అరెస్ట్ వివరాలను వెల్లడించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి తరలిస్తున్న ఒక మహిళను పెద్దపల్లి టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ జి.కృష్ణ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. గంజాయి తరలిస్తున్న మహారాష్ట్ర చంద్రపూర్ రైత్వరి కాలరికి చెందిన ఆరే భాగ్యవతిని అరెస్ట్ చేసినట్లు నిందితురాలి నుండి సుమారు 2 లక్షల రూపాయల విలువ గల 4.05 కిలోల ఎండు గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర చంద్రపూర్ రైత్వరి కాలరికి చెందిన ఆరే భాగ్యవతి అలియాస్ భాగ్య బ్యూటీ పార్లర్ నడుపుకుంటూ జీవిస్తోంది. ఆమె భర్త శ్రీనివాస్ ట్రాక్టర్ డ్రైవర్ కాగా, వారికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. భర్త గత కొన్ని సంవత్సరాల నుండి ఆమె వద్దకు రాకుండా గోదావరిఖని గంగనగర్‌లోని తన తల్లి గారి వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో నిందితురాలు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గత 6 నెలల నుండి గంజాయిని తక్కువ ధరకు కొని నాగపూర్ రైల్వే స్టేషన్ నుండి గోదావరిఖని పరిసర ప్రాంతంలో ఎక్కువ ధరకు అమ్ముతోంది. ఈ నెల తేదీ 06 నాడు నాగపూర్ రైల్వే స్టేషన్‌కు వెళ్లి అక్కడ ఫోన్ ద్వారా పరిచయం అయిన గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి గంజాయిని కొని బ్యాగ్‌లో పెట్టుకుంది. తేదీ 07 నాడు రైలులో పెద్దపల్లి స్టేషన్‌లో దిగి నడుచుకుంటూ వస్తుండగా మధ్యాహ్నం పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు ఆమెను చూశారు. పోలీసులను చూసి నిందితురాలు పరిగెత్తగా చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితురాలికి గంజాయి అమ్మిన గుర్తు తెలియని వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. నిందితురాలిని పట్టుకున్న ఎస్సైలు జె.లక్ష్మణ్ రావు, జె నరేష్, ఏఎస్సై ఆంజనేయ రావు, పోలీస్ కానిస్టేబుల్ కె.సతీష్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ శ్రీలతలను పెద్దపల్లి ఏసీజీ జి.కృష్ణ అభినందించి రివార్డ్ అందజేశారు.

ఆటోను డీ కొన్న కారు.. ఒకరి మృతి

ఒకరికి తీవ్ర గాయాలు.. మరో నలుగురికి గాయాలు

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ శివారులో రాజీవ్ రహదారిపై కరీంనగర్ వైపు వెళ్తున్న ఆటోను వెనుక నుండి కారు ఢీకొనడంతో ఆటోలో ఉన్న ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయం కాగా.. మరొకరు తీవ్రంగా గాయపడి ప్రాణాలతో కొట్టుమిట్టాలా డుతున్నాడు. ఆటోలో ఉన్న మరో నలుగురు స్వల్ప గాలతో బయటపడ్డారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లికి చెందిన ఎల్లయ్య మృతి చెందాడు. వీణవంక కు చెందిన తూర్పట్టి రమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గాయపడ్డ వ్యక్తిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బావిలో శవమై తేలిన యువకుడు రాహుల్ కేసు విషాదాంతం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన అంకం రాహుల్ హైదరాబాద్ లో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం పూర్తి చేసి ఒక సంస్థలో ఇంటర్న్ షిప్ చేస్తున్నాడు అతను మే 27నుండి కనిపించడం లేదని తల్లి దండ్రులు ఆందోళన చెందారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా సింగరాయ కొండ సమీపంలోని ఓ బావిలో అతని మృత దేహం లభ్యమైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం రాహుల్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది . ఈ ఘటనకు సంబందించిన వివరాలు తెలియాల్సి ఉండగా, సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. రాహుల్ ని హత్య చేసి బావిలో పడవేశారా, లేదా ఆత్మహత్యకు పాల్పడ్డారా అన్న విషయం విచారణలో తెలియాల్సి ఉంది. దీనితో అయిలాపూర్ గ్రామంలో విశాదఛాయలు అలుముకున్నాయి.

తల్లి మరణ బాధతో కుమారుడి ఆత్మహత్య

నేత్రదానంతో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన రుద్రవేణి మధు (30) సోమవారం మధ్యాహ్నం తన పాత ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదాన్ని మిగిల్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గతంలో తల్లి సతవ్వతో కలిసి బైక్‌పై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందగా మధుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ ఘటన తర్వాత నుంచి ఒంటరితనం, ఆరోగ్య సమస్యలతో మానసికంగా తీవ్ర



ఆవేదనకు గురైన మధు జీవితంపై విరక్తి చెందుతూ ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కొడిమ్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషాద ఘటనలోనూ కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. మృతి చెందిన తల్లి, కొడుకు ఇద్దరి నేత్రాలను ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్యూట్‌కు దానం చేయడం ద్వారా అంధుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపే గొప్ప నిర్ణయం తీసుకున్నారు. వారి నేత్రదానం సమాజానికి స్ఫూర్తిదాయక సందేశంగా నిలిచింది.

కేజీబీవీ లో గెస్ట్ లెక్చరర్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

స్పెషల్ ఆఫీసర్ నిశాంత్ షాహెదా

మేడిపల్లి :: ప్రభాత వార్త



మండలం లోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో 202627 విద్యా సంవత్సరానికి గానుఖాళీ వున్న గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ నిషాత్ షాహెదా తెలిపారు.ఇంటర్ కంప్యూటర్ సైన్స్ బోదించుటకు పీజీసీఆర్టీ (బీఈ / బీటెక్ సీఎస్ఈ /ఐటీ) ఎంసీఏ / ఎంఎస్సి కంప్యూటర్స్ (ఏమ్మేస్ ఐటీ) (ఎంసీస్)చదివిన వారు,.ఇంగ్లీష్ బోదించుటకు ఎమ్మెఇంగ్లీష్ / బి ఏడ్ చదివిన వారు అర్హులని .ఆసక్తి గల అభ్యర్థులు కస్తూర్బా విద్యాలయం లో ఈ నెల11 వ తేదీ సాయంత్రం4:30 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు..

గ్రామాభివృద్ధికి ప్రజలే కేంద్రబిందువు

మేడిపల్లి, ప్రభాతవార్త :

ప్రజల అవసరాలు, గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యక్షంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చిట్యాల హైమావతి సురేష్ తెలిపారు. గ్రామసభలో గ్రామ ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి నేరుగా సూచనలు, అభిప్రాయాలు స్వీకరించారు. గ్రామంలో తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం,ఇతర మౌలిక వసతులకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించేందుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం సర్పంచ్ చిట్యాల హైమావతి సురేష్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రజల సూచనలు, అవసరాల ఆధారంగానే అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అంజుమ, ఆర్ఐ మంగే నాయక్, జేఎల్ఎం రాజేందర్, గ్రామ కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ రాజేందర్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత

గంగాధర్కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వెల్లడించారు. కోరుట్ల పట్టణం లోని 13, 16, 18, 20, 21, 22 వార్డుల్లో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభలు నిర్వహించి ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ ఇంటి నుండి వెలువడే తడి పొడి హానికార చెత్త వేరు చేసి ఇంటి ముందుకొచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దుకుందాన్నారు. కోరుట్ల పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా వార్డుల కౌన్సిలర్లు స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



అనుమానిత వ్యక్తులపై నిఘా పై తనిఖీలు

కోరుట్ల, ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల బస్టాండు, ఇంపార్టెంట్ రద్ది గా ఉండే, మార్కెట్ ఏరియాలలో అనుమానిత వ్యక్తులను, మాదకద్రవ్యాలు ఎవరైనా సేకరిస్తున్నారా తరలిస్తున్నారా అని పలు ప్రదేశాల్లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. ముఖ్యమైన ప్రదేశాలలో జగిత్యాల పోలీస్ హెడ్ క్వార్టర్ నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన డాగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు చేపట్టారు. ప్రజలంతా కూడా అనుమానిత వ్యక్తుల గురించి, మత్తు పదార్థాల రవాణా సమాచారం గురించి తెలిసినచో సంబంధిత పోలీసులకు తెలపాలని సూచించారు.

మాయమాటలు చెప్పి బంగారం దొంగలించిన నిందితురాలు అరెస్టు

కోరుట్ల, ప్రభాతవార్త :



వృద్ధ మహిళకు మాయమాటలు చెప్పి ఆమె మెడలో నుండి మోసపూరితంగా 25 గ్రాముల బంగారంను కాజేసిన లేడీ కిలాడిని 24 గంటల్లో పట్టుకున్నారు. కోరుట్ల సీఐ కే. లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 6న మధ్యాహ్నం కోరుట్ల బస్టాండ్ లో రాయికల్ వెళ్లడానికి బస్సు గురించి ఎదురుచూస్తున్న కోటే గంగు, 70 సంవత్సరాలు వయసు గల వల్లంపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలితో పరిచయం పెంచుకొని నీకు మోకాళ్ళ నొప్పులు ఉన్నాయి నాకు తెలిసిన డాక్టర్ ఉన్నాడని నమ్మించి వృద్ధ మహిళలను ఆటోలో కోరుట్లలోని నంది కామన్ దగ్గరికి తీసుకుని వచ్చి ఒక బిల్డింగ్ చూపించి ఇందులో డాక్టర్ ఉంటాడని నీకు ఎక్రే తీయాల్సి ఉంటుంది కాబట్టి మెడలో వస్తువులు ఉండకూడదని ముసలావిడ మెడలోని 25 గ్రాముల బంగారు గొలుసును తీసుకొని ఆమెను ఒకచోట కూర్చోబెట్టి కూరగాయలు కొనుక్కొని వస్తానని నమ్మించి బంగారు గొలుసుతోటి కూడా ఇచ్చిన మహిళ తిరిగి రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన ముసలావిడ అదే రోజు రాత్రి కోరుట్ల ఎస్ఐ ఎం. చిరంజీవిని ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. ఎస్ఐ తన సిబ్బంది తోటి రంగంలోకి దిగి బస్టాండ్ నందు, నందికమన్ ఏరియాలో అమర్చిన సీసీ కెమెరాలను పరిశీలించిన ఎస్సై గారు వృద్ధ మహిళ ద్వారా నేరస్తు రాలి వివరాలు సేకరించి, కేడి లేడీ ని ఈనెల 8న కోరుట్ల బస్టాండ్ లో ఆ మహిళను గుర్తించి ఆమెను అదుపులోనికి తీసుకొని విచారించగా సదర్ మహిళ నవీపేట మండలం మోకానిపల్లి గ్రామానికి చెందిన దండ్ల లావణ్య గుర్తించగా, గతంలో ఈ మహిళ పైన ఇదే రకమైన ప్రవృత్తితో వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయి ఏడాది పాటు జైలు జీవితం గడిపి బయటకు వచ్చిన తర్వాత మళ్లీ దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని ఈ నెల వృద్ధ మహిళను మోసగించి ఎత్తుకెళ్లిన బంగారాన్ని అదే రోజు సాయంత్రం ఆకుల ప్రసాద్, నిజాంబాద్ అను స్వర్ణకారునికి అమ్మగా వచ్చిన రెండు లక్షల 50 వేల రూపాయల నుండి కొంత ఖర్చు చేసుకోగా మళ్లీ దొంగతనం చేయడానికి కోరుట్ల వచ్చిన ఆ మహిళ వద్ద నుండి రూ. 2లక్షల మూడువేల రూపాయలు అలాగే దొంగ సొత్తు కొన్న ఆకుల ప్రసాద్ వద్ద నుండి బంగారు గొలుసును సాధనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో దొంగ బంగారం కొన్న ఆకుల ప్రసాద్ అనే బంగారం షాపు యజమాని వద్ద నుండి అట్టి బంగారాన్ని రికవరీ చేసి, అతనిని కూడా కేసులో ఇన్వాల్వ్ చేసి రిమాండ్ కు పంపమన్నారు. ఎవరైనా గుర్తుతెలియని మహిళ పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాంటి వారి పైన అనుమానం వచ్చిన వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని, దొంగ సొత్తుకొని అటు నగదు, బంగారం కోల్పో వలసి వచ్చిన స్వర్ణకారులు ఎవరు కూడా దొంగ సొత్తు కొని నష్టపోవద్దన్నారు. కేసు నమోదు అయిన వెంటనే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ మెట్పల్లి రాములు పర్యవేక్షణలో సీఐ లక్ష్మీనారాయణ సూచనల మేరకు ఎస్సై ఏం. చిరంజీవి, ఎఎస్ఐ రాజశ్రీ, హెడ్ కానిస్టేబుల్ లింబాద్రి, కానిస్టేబుల్ కిరణ్, రాజ్ కిరణ్, లు లేడీ కిలాడీని పట్టుకోవడంలో విశేష కృషి చేసినందున ఎస్పి అశోక్ కుమార్ అభినందించారు.



అవగాహన సదస్సు

కోరుట్ల రూరల్ ప్రభాతవార్త



కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామపంచాయతీ లో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. పలు అంశాలైన ఘన వ్యర్థాల నిర్వహణ 2026 నియమాలు సుప్రీంకోర్టు గైడ్లైన్స్, వర్షాకాల ముందస్తు సన్నాహాలు, అర్రైవ్ అలీవ్ , వన మహోత్సవం పర్యావరణ పరిరక్షణ, సురక్షి తమైన తాగునీరు, ఎల్ నినో కారణంగా వ్యవసాయ రంగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు మహిళా సంరక్షణ పై అవగాహన కల్పిస్తూ జల సంరక్షణ మన సంరక్షణ మొదలగు అంశాలపై వివిధ శాఖలకు చెందిన అధికారులకు పలు సూచనలు చేశారు.పంట పొలాలలో వరి కొయ్యలను, వ్యర్థాలను కాల్చే రైతులపై 5 వేల నుంచి 25 వేల వరకు జరిమానా విధించుటకు ప్రజలందరి ఆమోదంతో గ్రామ సభలో తీర్మానించారు .ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై చిరంజీవి , డి ఏ ఓ భాస్కర్ , ఎమ్మార్వో కృష్ణ చైతన్య ఎంపీ ఓ , ఎం ఏ ఓ , గ్రామ సర్పంచ్ లతీక , ఉప సర్పంచ్ జాన వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి నరసారెడ్డి మరియు వార్డు మెంబర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త

కోరుట్ల పట్టణ 31 వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ ఏలుగూరి శ్వేత కిరణ్ లతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణానికి టెంకాయ కొట్టి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని చెడిపోయిన రోడ్లను మరమ్మత్తులు చేయడంలో భాగంగా 31వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ వేలుగూరి శ్వేత కిరణ్ లతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని 31 వ వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కృషి చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర వేలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సహకారంతో కోరుట్ల పట్టణాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ 31 వ వార్డు కౌన్సిలర్ ఏలూరు శ్వేత కిరణ్ అధికారులు వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

-కలెక్టర్ కె. హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త :



ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన అంబిలపు కౌశిక్ కళ్యాణ్ తనకు దివ్యాంగుల పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. అదేవిధంగా సిర్పూర్ టి మండలం కొమ్ముగూడ గ్రామానికి చెందిన దుర్గం హోక్టు తమకు చెందిన వ్యవసాయ భూమిని కౌలుకు ఇస్తే కబ్జా చేసుకున్నాడని అట్టి భూమిని తిరిగి ఇప్పించాలని, కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ కు చెందిన కవిత మండల్ తన భర్త ఎల్ఐసిలో భీమా ప్రీమియం తీసుకొని మృతిచేందాడని భీమా డబ్బులు ఇప్పించాలని, ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి చెందిన దేశబోయిన నవీన్ తనకు వస్తున్న ఆసరా పింఛను డబ్బులు బ్యాంకు ద్వారా ఇప్పించాలని, కాగజ్ నగర్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన పెరుగు కమలాబాయి తనకు చెందిన భూమిలో అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నారని ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని, చింతలమానేపల్లి మండలం కర్జెల్లి గ్రామానికి చెందిన గందే శంకరయ్య గతంలో వచ్చిన ఆసరా పింఛన్ 2 నెలల నుండి రావడం లేదని పింఛన్ పున: రుద్దరించాలని, రెబ్బెన మండలం తుంగెడ గ్రామానికి చెందిన డొంగ్రి సంధ్య దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని, బెజ్జూర్ మండలం రెబ్బెన గ్రామానికి చెందిన మల్లేష్ తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం

-కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 08, ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను స్పష్టంగా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు, దరఖాస్తులు స్వీకరించారు. దాదాపు 150కు పైగా అర్జీలు అందాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలన్నారు. "ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వహించొద్దు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల జాబితా తయారుచేసి, వారంరోజుల్లో పరిష్కారం చూపాలి" అని సూచించారు. సమస్యల పరిష్కారానికి శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని, నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, భూ వివాదాలు, డ్రైనేజీ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అనంతరం సోమవారం సాయంత్రం కలెక్టర్ భవేశ్ మిశ్రా సారంగాపూర్ మండలం యాకర్‌పల్లి, భానాపూర్ మండలం మస్కాపూర్‌లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, తూకం, నాణ్యత పరిశీలన, గన్నీ బ్యాగుల లభ్యతపై అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల కొనుగోలు చేశారు, ఇంకా ఎంత మిగిలి ఉందో వివరాలు ఆడిగి తెలుసుకున్నారు.ధాన్యం తరలింపు వేగవంతం చేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి అదనంగా హమాలీలను, లారీలను సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. "జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి. కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని తడవకుండా టార్పాలిన్లు కప్పుకోవాలి" అని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. మిగిలిన ధాన్యం కొనుగోలు, తరలింపు 3 రోజుల్లో పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, డీఎస్ఓ సుధాకర్, తహసీల్దార్లు విజయ కాంతారావు, సుజాత, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 8, ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండల కేంద్రానికి చెంది!!!నరాజు గౌడ్ తాను డిగ్రీ, పి జి డి సి ఏ, డి.ఈడి. పూర్తి చేశానని, గతంలో కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు.బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన కదారి బీరయ్య తనకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఊరిలోని అందరి ఇళ్ళ నుండి వచ్చే మురుగునీరు తన భూమిలోకి రావడంతో వ్యవసాయ సాగు చేయలేకపోతున్నానని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సుభాష్ రోడ్ కు చెందిన జె.శాంతయ్య తాను సింగరేణి ఉద్యోగం చేసి పదవి విరమణ పొందానని, తాను కష్టార్జితంతో కొనుగోలు చేసిన ఇంటిని తన పెద్ద కుమారుడు ఆక్రమించుకున్నాడని, తన చిన్న కుమారునికి సింగరేణి ఉద్యోగం కల్పించానని, ప్రస్తుతం తన కుమారులు తన, తన భార్య బాగోగులు చూడడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భూపాలపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన బుర్ర లచ్చయ్య తన తండ్రి పేరిట జైపూర్ మండలం షెట్ పల్లి గ్రామ శివారులో భూమి ఉందని, ఆయన మరణానంతరం కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి రాములు తనకు గతంలో 88 శాతం దివ్యాంగత్వం నిర్ధారించబడి పింఛన్ మంజూరు అయిందని, ఇప్పుడు తక్కువ శాతంతో నిర్ధారించడంతో పింఛన్ ఆగిపోయిందని, నిరుపేద అయిన తన పరిస్థితి అర్థం చేసుకొని పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ ప్రాంతవాసులు తమ ప్రాంతంలోని రైల్వే గేట్ వెనక ఏర్పాటు చేస్తున్న బార్ కం రెస్టారెంట్ నివాస గృహాల మధ్యన రైల్వే ఫుడ్ ఓవర్ బ్రిడ్జికి అతి సమీపంలో ఉన్నందున అభ్యంతరాలు తెలుపుతున్నామని, బార్ రెస్టారెంట్ ఏర్పాటు నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పి డి ఎస్ యు ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల పట్టిక నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని కోరారు. చెన్నూర్ పట్టణంలోని పద్మ నగర్ కు చెందిన తన్నీరు ప్రమీల నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని జూలపల్లి,అబ్బాపూర్,కోనరావుపేట గ్రామాలలో కేతి బచావో అభియాన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీరు అవసరమయ్యే పంటలు అయిన కంది,పెసరు,మినుములు,నువ్వులు వేసుకోవాలని తప్పనిసరిగా వరి వేసుకోదలుచుకున్నా రైతులు సల్పకాలిక రకాలు అయినా ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638,జేజిఎల్ 1798 ఏంచుకోవాలని సూచించారు. కేతి బచావో అభియాన్ నేల సంరక్షణ మీద మాట్లాడుతూ రసాయన ఎరువులు,పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు వరి కోసిన తర్వాత పంట అవశేషాలను కాల్చడం వల్ల నేను ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా పర్యావరణ గాలి కాలుష్యం తో పాటు అస్తి నష్టం ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది.కావున నేలలో రైతులు పచ్చి రొట్టె ఏరువులైన జీలుగా వేసుకొని నెలలో కలియ దున్నడం వల్ల నేల సారవంతం అవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

-ఎంపీడీవో, తహసిల్దార్, ఏవో.

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని ఓదెల, నాంసానిపల్లి, కొమిర, జీలకుంట, శానగొండ, రూపునారాయణపేట , ఇందుర్తి, గోపరపల్లి , హరిపురం , పిట్టల ఎల్లయ్య పల్లె, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో మండల అధికార యంత్రాంగం ద్వారా గ్రామ సభలు నిర్వహించారు ఈ సందర్భంగా ఈ గ్రామ సభ లకు స్థానిక సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో అనిల్ రెడ్డి , ఏవో భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం ఓదెల గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగిందని గ్రామాల అభివృద్ధి పారిశుద్ధం సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక గ్రామ సభలో అధికారులు పలు సూచనలు చేశారు అనంతరం మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ మాట్లాడుతూ ఏలినినో ప్రభావం వలన అస్థిర వర్షాలు నమోదు అవుతాయి అని తెలిపారు కావున రైతులు ఆరుతడిపంటలు, తక్కువ నీరు ద్వారా పండే పంటలు వేసుకోవాలి అని కోరారు తప్పనిసరి పరిస్థితుల్లో వరి పంట వేసే రైతులు మధ్యకాలిక, స్వల్పకాలిక వరి రకాలను వేసుకోవాలి అన్నారు కేతి బచావో అభియాన్ లో భాగంగా రైతులు సాగు నేలను కాపాడుకోవాలి అన్నారు. పంట వ్యర్థాలు కాల్చకుండా భూమి లో కలియదున్నాలి అన్నారు. అధికమైన ఎరువులు, పురుగుమందులు, గడ్డి మందులు స్ప్రే చేయకుండా సహజ ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో పంటల సాగు చేయాలి అన్నారు. దీని ద్వారా భూసారం పెరుతుంది అన్నారు. భవిష్యత్తు తరాలకు సారవంతమైన వ్యవసాయ భూములను ఇవ్వాలి అని అన్నారు

గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలపై అవగాహన

ఓదెల ప్రభాతవార్త:ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించగా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు స్థానిక సర్పంచ్ పిట్టల రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వినియోగంపై గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలపై ప్రజలకు పలు సూచన చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పిట్టల రవికుమార్ గ్రామ కార్యదర్శి అమూల్య ఇరిగేషన్ ఏ ఈ రాజేంద్రప్రసాద్ ఏ ఈ ఓ సాగర్ వార్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకాలు దేశానికే ఆదర్శం

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికి ఆదర్శమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మెట్‌పల్లి మండలం, పట్టణానికి చెందిన 69 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.69,08,004 విలువైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్ల విషయంలో కేసీఆర్



ఎల్లప్పుడూ అండగా నిలిచారని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసాయని తెలిపారు. పేదల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. చెక్కుల పంపిణీ అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్యవైశ్య విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



స్థానిక వాసవి గార్డెన్స్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్యవైశ్య విద్యార్థిని, విద్యార్థుల ప్రతిభా పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆర్యవైశ్య సంఘం పెద్దలతో కలిసి సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ మరియు ఎప్‌సెట్ (నితిశిదినిగి) పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించి, విశేష ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య అణిముత్యాలను ఈ వేదికపై నిర్వాహకులు ఘనంగా సత్కరించి, మెమెంటోలతో పాటు పురస్కారాలను అందజేశారు. విద్యార్థులతో పాటు వారిని ఉన్నతంగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను కూడా సంఘ పెద్దలు శాలువాలతో ఘనంగా గౌరవించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు మరియు ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. విద్యా రంగంలో మన ఆర్యవైశ్య విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరచడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆర్యవైశ్య సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ దోస్త్ రిజిస్ట్రేషన్లకు ఈ నెల 15 వరకే అవకాశం

మెట్పల్లి అర్బన్, ప్రభాత వార్త :



ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరడానికి దోస్త్ ద్వారా మూడవ మరియు చివరి దశలో అడ్మిషన్ లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ నెల 15వ తేదీ వరకే అవకాశం అని జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య అన్నారు. మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో సోమవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ఫీజు 425 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, బి.ఏ మరియు బీకాం (కంప్యూటర్స్ కోర్సు)లలో చేరడానికి ఈనెల 15వ తేదీ చివరి తేదీ అని, కానీ వెబ్ ఆప్షన్ లకు మాత్రం 16 వ తేదీ చివరి తేదీ అని అన్నారు. ఇంటర్మీడియట్, ఒకేషనల్ , ఓపెన్ ఇంటర్ వంటి కోర్సులు ఉత్తీర్ణులైన విద్యార్థులు వెంటనే మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సంవత్సరము ఉపకార వేతనాలు మాత్రం విద్యార్థుల బ్యాంకు ఖాతాలలోనే జమ ఆవుతాయని, అర్హులైన విద్యార్థులందరికీ ఉపకార వేతనాలు మంజూరవు తాయని ఆయన స్పష్టంగా ప్రకటించారు. దోస్త్ మూడవ దశలోనే విద్యార్థులు విధిగా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనే ఎంపిక చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య సూచించారు. ఈ సమావేశంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ , బిల్ల రాజేందర్, దోస్త్ కోఆర్డినేటర్ ఏ.మనోజ్ కుమార్, బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన నిత్యవసర వస్తువులతో పాటు గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

జమ్మికుంటప్రజుజారాబాద్, ప్రభాత వార్త: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేద ప్రజలపై కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపుతుందని, పెరిగిన నిత్యవసర వస్తువులతో పాటు గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరపై కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం 29 రూపాయలు ధర పెంచి పేద ప్రజలపై మొయ్యని భారాన్ని వేశారని, ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు, పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో మళ్లీ గ్యాస్ సిలిండర్ ధరను మరింత పెంచడం ప్రజలపై అదనపు భారం మోపడమేనని, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే పెంచిన నిత్యవసర వస్తువులతో పాటు గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిత్యవసర వస్తువులతో పాటు గ్యాస్ ధరలను పెంచడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే చర్యలను చేపట్టాలని ఈ సందర్భంగా అంబాల రాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు బదిలీ

జమ్మికుంటప్రజుజారాబాద్, ప్రభాత వార్త: హుజూరాబాద్ ఆర్డీఓ గా పని చేస్తున్న ఎస్. రమేష్ బాబు ఆందోల్ జోగిపేట ఆర్డీఓ గా బదిలీ చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో హుజూరాబాద్ ఆర్డీఓ గా నిర్మల్ జిల్లా ప్రత్యేక కలెక్టర్ గా పని చేస్తున్న జల కుమారి నాయక్వాడి ని నియమించింది.

క్రీడలతో మానసిక ఉల్లాసం

జమ్మికుంటప్రజుజారాబాద్, ప్రభాత వార్త: క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధారుడ్యం పెంపొందుతాయని జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు సొల్లు సారయ్య అన్నారు. మండలంలోని రాంపూర్ లో ఏర్పాటు చేసిన వేసవి క్రీడ శిక్షణ శిబిరం సోమవారం హుజూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని శిక్షణ శిబిరంలో నేర్పిన మెలకువలను పాటించి క్రీడల్లో రాణించాలన్నారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనని గుర్తు చేశారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి, సీనియర్ క్రీడాకారుడు పరుశురాం క్రీడాకారులకు దుస్తులు సమకూర్చగా ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి అంజన్న, విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు రాజిరెడ్డి, వెంకట రెడ్డి, ఎస్జీఎఫ్ నాయకులు రవి కుమార్, శ్రీనివాస్, శిక్షకులు రాజ్ కుమార్, సోను, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఈ నెల 20 న లోక్ అదాలత్ విజయవంతం చేద్దాం

జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి.



మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త: ఈ నెల 20 న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రో లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కక్షిదారులు పరస్పరం రాజీ పడటంలో న్యాయవాదులు మరియు పోలీసులు సహక రించాలని విజ్ఞప్తి చేసారు. మీడియాషన్ కో ఆర్డినేటర్లు కూడా కక్షిదారులని కౌన్సిలింగ్ ద్వారా రాజీ పడేట్టు కృషి చేయాలని పేర్కొన్నారు. శ్రీరామ్ చిట్స్ మరియు కెనరా బ్యాంకు మేనేజర్లు కూడా వారి ఖాతాదారులపై కేసులు విరమించుకోవడానికి చర్చల ద్వారా ప్రయత్నించాలని కోరారు. ఈ సమావేశం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సీఐ సురేష్, ఎస్సైలు కిరణ్ కుమార్, నవీన్, అశోక్, మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, తునికి వేణు గోపాల్, బక్కూరి రమేష్, పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, పోలకొండ దయాకర్ వర్మ జేడి సుధాకర్, తెడ్డు ఆనంద్, గురిజెల గోపి, తుల రాజేందర్ ఉన్నారు.

కాలిపోయిన ఈతవనాన్ని పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మున్సిపాలిటీ అనుబంధ గ్రామమైన రేగుంట 15వ వార్డులో ప్రమాదవశాత్తు కాలిపోయిన ఈతవనాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సోమవారం పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ, ఈతవనం కాలిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. గీత కార్మికుల జీవనాధారమైన ఈత చెట్లు అగ్నికి ఆహుతి కావడం వల్ల వారి ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే ఆదుకోవాలని ఫోన్ ద్వారా అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్, స్థానిక గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి లో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ 154 దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సద్వినియోగం చేసుకోవాలిజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు . గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

మోర్రాయి పల్లెలో గో టు విలేజ్ కార్యక్రమము



ముస్తాబాద్ ప్రభాత వార్త:

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్మెట రాజు ఆధ్వర్యములో మోర్రయి పల్లె గ్రామములో సోమవారం ఎమ్మార్పీఎస్ గద్దెకు భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు తమ రిజర్వేషన్ల ను సద్వినియోగించుకోవాలనీ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి పుట్ట రవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు కనాపురం లక్ష్మణ్, విహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ సడిమెల శోభారాణి,దొబ్బల ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్ అందజేత

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పందించి, సమస్య పరిష్కరించారు. కలెక్టరేట్ కి వచ్చిన దివ్యాంగుల సమస్యలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని తక్షణమే స్పందించి చింతకింది లస్మయ్య కు మాన్యువల్ ట్రై సైకిల్, ముద్రకోల దీనకు వీల్ చైర్ అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారికి వెంటనే మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో స్పందించి మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు

విద్యా శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఈ నెల 15న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యా శాఖ ప్రత్యేక దృష్టిలో సారించాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి అనిల్ సూచించారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం నిబంధనలను ఉల్లంఘిస్తూ,విద్యాసంస్థలుగా కాకుండా వ్యాపార కేంద్రాలుగా మార్చుకుంటున్నారని విమర్శించారు.విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలల నుంచే పుస్తకాలు,యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెచ్చి,పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు.అలాగే సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రతి ఒక్క ప్రైవేట్ పాఠశాలలో 25 ఉచిత నిర్బంధ విద్య అందజేయాలని, చట్టంలో ఉన్న జిల్లాలో ఏ ఒక్క పాఠశాల కూడా అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల బస్సులకు అవసరమైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు,భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి,నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య,బండారి చందు,ఏనుగుల అరవింద్,సురేందర్, విష్ణు,అఖిల్,మహేష్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను శిక్షించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ టి ఆర్ విగ్రహంపై నల్లగొండలో పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ను టార్గెట్ చేసి ఇలా చేయడం,తెలుగుదేశం పార్టీని ముఖాముఖి ఎదుర్కోలేని పిరికిపందల చర్యగా దామెర సత్యం వ్యాఖ్యానించారు.తక్షణమే ఈ కుట్రకు పాల్పడిన దుండగులను గుర్తించి క్రిమినల్ చర్యలతో పాటు కఠినంగా శిక్షించాలని సత్యం డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు.

సిరిసిల్ల వార్త



సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడానికే గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపిడిఓ శశికళ పేర్కొన్నారు. 99రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలములోని అనంతారం,చిక్కుడువానిపల్లె,రామాజీపేట, పెద్దలింగాపూర్, దాచారం,సిరికొండ,తెనుగువానిపల్లె, బోటిమీదిపల్లె, అనంతగిరి గ్రామాలలో సోమవారం జరిగిన గ్రామ సభలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.సర్పంచుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంబంధిత శాఖల్లో ఉన్న సమస్యలను ప్రజలు అధికారులకు విన్నవించారు.అయితే ప్రభుత్వం మంచి ఉద్దేశముతో గ్రామ సభలు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం నామ మాత్రంగా హాజరైతున్నారని ప్రజల నుండి విమర్శలు వినబడుతున్నాయి.పేరుకు మాత్రమే గ్రామ సభలు జరుపుతున్నారని, సమస్యలకు పరిష్కారం చూపడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,మండల,గ్రామ స్థాయి అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

అగ్నివీర్ లకు అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఓదెల అనంద్,శివ పట్టుదలతో చదివి అగ్నివీర్ ఉద్యోగం సాధించగా అన్నదమ్ములను అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. అధ్యక్షులు బండారి నర్సయ్య ఆధ్వర్యంలో శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కునబోయిన బాలరాజు,కోశాధికారి సత్యనారాయణ గౌడ్, పిఆర్ఓ రాజ ఎల్లయ్య,దయ్యాల సురేష్,పర్వ ఐలయ్య,కోహెడ భాస్కర్ గౌడ్,మొగిళ్ళ బాబు,అంతటి తిరుపతి,మహేష్, దినేష్,మేకల ఐలయ్య, సతీష్,రమణారెడ్డి పాల్గొన్నారు.

సర్పంచులకు ఊరఆరు నెలల నిరీక్షణకు తెర

ఉమ్మడి నల్గొండ జిల్లాకు రూ.7.30 కోట్ల గౌరవ వేతనాల విడుద 1779 మంది సర్పంచుల ఖాతాల్లో త్వరలో జమ కానున్న నిధులు గ్రామ పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం బకాయిల చెల్లింపు

యాదాద్రి భువనగిరి బ్యూరో ,ప్రభాతవార్త

:గత ఆరు నెలలుగా గౌరవ వేతనాల కోసం ఎదురుచూస్తున్న సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ తాజా ఉత్తర్వులు జారీ చేస్తూ ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 1779 మంది సర్పంచులకు మొత్తం రూ.7 కోట్ల 30 లక్షల 99 వేల 110 రూపాయలను విడుదల చేశారు. 2025 డిసెంబర్ నుంచి 2026 జూన్ 30 వరకు బకాయిగా ఉన్న గౌరవ వేతనాలను చెల్లించేందుకు ఈ నిధులను మంజూరు చేశారు. ఒక్కో సర్పంచ్‌కు రూ.41,090 చొప్పున చెల్లింపులు జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాలోని మూడు జిల్లాలకు విడివిడిగా నిధులను కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 427 గ్రామ పంచాయతీల సర్పంచులకు రూ.1 కోటి 75 లక్షల 45 వేల 430 రూపాయలు, సూర్యాపేట జిల్లాలోని 486 మంది సర్పంచులకు రూ.1 కోటి 99 లక్షలబాధ్యతలను భుజాన వేసుకుని పనిచేస్తున్న సర్పంచులు గౌరవ వేతనాల చెల్లింపులో నెలల తరబడి ఆలస్యం కావడంతో చిన్న గ్రామ పంచాయతీల సర్పంచులు వ్యక్తిగతంగా అప్పులు చేసి గ్రామ అవసరాలను తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ప్రజాప్రతినిధులు వాపోయారు. ఇటీవల పలు జిల్లాల్లో సర్పంచ్ సంఘాలు ఆందోళనలు చేపట్టడం, పెండింగ్ గౌరవ వేతనాల విడుదలపై ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం బకాయిల విడుదలపై చర్యలు వేగవంతం చేసినట్లు

నిరుపేద వర్గాలకు ప్రభుత్వం అండ

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నిరుపేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉన్నదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాలలో ప్రజాపాలన వార్డు సభలలో పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ జగిత్యాల పట్టణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నిర్వహించిన వార్డు సభలు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు పట్టణంలోని 3, 4, 23, 24, 5, 6, 7, 25, 26, 41, 12, 13, 27, 28, 29, 30, 31, 43, 35, 46, 47, 48 వార్డులలో విడతల వారీగా ఏర్పాటు చేసిన వార్డు సభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ..మన ఇంటి నుండే మార్పు రావాలి, నాలుగు డబ్బాల చెత్త సేకరణతో జగిత్యాలను పరిశుభ్రమైన పట్టణంగా మారుద్దాం అన్నారు జగిత్యాల పట్టణాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా, ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణ వ్యవస్థను, వృక్షజాలాన్ని, జంతుజాలాన్ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్, కాలుష్య వ్యర్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మన నిరక్ష్యం వల్ల తాగే నీరు, పీల్చే గాలి, తినే తిండి కలుషితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ పరిస్థితిని మార్చడానికి ప్రతి ఇల్లూ ఒక పునాదిగా మారాలని కోరారు. ఇళ్ల నుండి వచ్చే వ్యర్థాలను రోడ్లపై వేయకుండా తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు మరియు హానికరమైన కెమికల్ వ్యర్థాలుగా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని స్పష్టం చేశారు.



వంటగది వ్యర్థాలైన తడి చెత్త ద్వారా మేలైన ఎరువుల తయారీ జరుగుతుందని, ప్లాస్టిక్ మరియు పేపర్ల వంటి పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపవచ్చని వివరించారు. చిన్నపిల్లల డైపర్లు, ప్యాడ్ల వంటి శానిటరీ వ్యర్థాలను, అలాగే బ్యాటరీలు, కెమికల్ బాటిళ్ల వంటి ప్రమాదకర వ్యర్థాలను విడిగా ఇవ్వడం ద్వారా పారిశుధ్య కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పట్టణంలోని 10 నుండి 15 వార్డులలో ఈ సరికొత్త 4 డబ్బాల చెత్త సేకరణ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు.

సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

- చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, వార్డు సభల ముఖ్య ఉద్దేశం ప్రజల వద్దకే పాలనను తీసుకురావడమేనని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందస్తుగా డ్రైనేజీల క్లీనింగ్, దోమల నివారణ చర్యలు మరియు వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని తెలిపారు. 18 ఏళ్ల నిండిన అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను అందజేస్తున్నామని, వార్డు సభలలో ప్రజల నుంచి వచ్చిన వినతులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సిఐ కరుణాకర్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది మహిళలు మరియు వార్డు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కమ్మునూర్‌లో ఉపాధి పనుల ప్రారంభం.!

ప్రజల మనిషి.. ప్రగతి సారథి సర్పంచ్ తోట శ్రీనివాస్

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని కమ్మునూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా శెణుక్కుంట చెరువులో వంద రోజుల (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ) పనులను గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ గ్రామ ప్రజలతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోట శ్రీనివాస్ స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకొని, పార పట్టి పనులను ప్రారంభించి ఉపాధి కూలీల్లో ఉత్సాహాన్ని నింపారు.అనంతరం సర్పంచ్ తోట శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్క కూలీకి ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లోని చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధి పనుల్లో కూలీలు చురుగ్గా పాల్గొనాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీలకు పని ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ చొరవతో గ్రామంలో పనులు ప్రారంభం కావడం పట్ల కమ్మునూర్ గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, కూలీలు పాల్గొన్నారు.

రామోజీరావు సేవలు చిరస్మరణీయం

-అక్కపెల్లి రవీందర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఈనాడు దినపత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సమాచార హక్కు చట్టం బలోపేతానికి రామోజీరావు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. సమాజంలో ఉన్న అనేక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన మీడియా సంస్థలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. మార్గదర్శి సంస్థ, అన్నదాత వంటి వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తూ వ్యవసాయ రంగానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. దేశ మీడియా రంగంలో రామోజీరావు చూపిన దారిలో నడవడం యువతకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. రామోజీరావు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆయన జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అక్కపెల్లి రవీందర్ పేర్కొన్నారు.

మనోవేదనతో యువకుడి ఆత్మహత్య

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల పరిధిలోని నర్సింహులపల్లి గ్రామంలో ఓ యువకుడు మనోవేదనతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన మాచర్ల అజయ్ (25) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడంతో తరచూ బాధలో ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో తన ఇంట్లోనే బ్లేడుతో గొంతు కోసుకుని బయటకు వచ్చిన అజయ్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై మృతుడి అక్క నాగి జ్యోతి ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన జడ్పర్ల డిటిఓ సందాని మహమ్మద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల డి టి ఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందాని మహమ్మద్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు.

జగిత్యాల వార్త



బిరిల్ల గుట్ట మైనింగ్‌పై 'ప్రజావాణి'లో కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



బిరిల్ల గుట్టను మైనింగ్ శాఖకు కేటాయించడాన్ని నిరసిస్తూ స్థానిక గ్రామస్థులు,మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి గ్రామంలో గల సర్వే నెంబర్ 596 లో విస్తరించి ఉన్న ఈ గుట్టను, గ్రామ సభ అనుమతి లేకుండా ఏకపక్షంగా మైనింగ్ విభాగానికి అప్పగించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.గతంలోనే గ్రామానికి ఉన్న రెండు గుట్టలలో ఒకదానిని మోడల్ స్కూల్ భవన నిర్మాణానికి కేటాయించగా, ప్రస్తుతం మిగిలి ఉన్న ఏకైక గుట్టను కూడా గనుల తవ్వకాలకు ఇవ్వడంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఈ మైనింగ్ లీజు నిర్ణయం వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలగడమే కాకుండా,గ్రామంలో కాలుష్య కోరలు చాచే ప్రమాదం ఉందని,గుట్టపై ఉన్న జీవవైవిధ్యం,వృక్ష సంపద,పక్షుల ఆవాసాలు పూర్తిగా నశించిపోతాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే,ఈ గుట్టను నమ్ముకుని ఉపాధి పొందుతున్న వందలాది మంది కూలీలు,ఉపాధి హామీ కార్మికులు పనులు కోల్పోయి వీధిన పడే పరిస్థితి దాపురిస్తుందని స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు పేద ప్రజలు మట్టి తెచ్చుకునే ఏకైక వనరును దూరం చేయడం అన్యాయమని వారు పేర్కొంటున్నారు. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఇచ్చిన ఈ మైనింగ్ అనుమతులను అధికారులు తక్షణమే రద్దు చేయాలని,లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరుడు, సర్పంచ్ బాలే రవి,ఉప సర్పంచ్ సిహెచ్ శేఖర్, వార్డు సభ్యులు జె.వినోద్,సిహెచ్ ప్రతాప్,ముఖ్య నాయకులు బాలే రంజిత్,గురునాథం గంగారం, గురునాథం గంగవ్వ,పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్థులు పాల్గొని మైనింగ్ నిలిపివేయాలంటూ డిమాండ్ చేశారు.

ది అఖిల్ భారతీయ విశ్వకర్మ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ గా బొందుకూరు శ్రీనివాస్

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ సిరిసిల్ల, జగిత్యాల,పెద్దపల్లి జిల్లాల సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశం లో కన్వీనర్‌గా బొందుకూరు శ్రీనివాస్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కార్యవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ గుండోజు గంగాధర్, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగా చారి, కోశాధికారి ఆవంచ మురళీధరాచారి , గౌరవ సలహాదారు కనపర్తి లక్ష్మ ణ్ చారి, అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి, మహిళా గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, కస్తోజు శ్రావణి మహిళా అధికార ప్రతినిధి, ఇంద్రాల అశ్విని మహిళా ఉపాధ్యక్షురాలు, బోనాల ఇందిర మహిళాకార్య దర్శి , దాసోజు లక్ష్మ ణా చారి ఉపాధ్యక్షులు, కొల్లోజు సురేష్ చారిప్రచార కార్యదర్శి, నరహరి చారి ముఖ్య సలహా దారు వీరాచారి జాయింట్ సెక్రటరీ, రాష్ట్ర కార్యదర్శి కర్ణకంటి నరసింహాచారి. ఉపాధ్యక్షుడు కట్ట వెంకటేష్. అధ్యక్షుడు దాసోజు లక్ష్మ ణ్ చారి, ఉపాధ్యక్షుడు శ్రీరామ్ మహిపాల్ చారి, వెంకట్ చారి సలహా దారు, ఎడవల్లి రాఘవాచారి యూత్ సెక్రటరీ, కొండోజు సురేష్ చారి అధ్యక్షుడు అంబర్ పేట, కె లోకనాథం ఇ సి మెంబర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి బాధితులకు కలెక్టర్ భరోసా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు.ప్రత్యేకంగా వృద్ధులు, దివ్యాంగుల వద్దకే వెళ్లి వారి అర్జీలను స్వీకరించిన కలెక్టర్, సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు సూచించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులు, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. వివిధ శాఖల్లో ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 144 దరఖాస్తులు అందాయి. జిల్లాలో 4, 6, 8, 10వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు జరుగుతున్నాయి. ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ సభల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు, అధికారులు పాల్గొన్నారు.



-ఆటోలో వచ్చిన వృద్ధురాలు

గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు బొల్లం మల్లవ్వ తన కుమారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేసేందుకు ప్రజావాణికి హాజరయ్యారు. ఆటోలో వచ్చిన ఆమె పరిస్థితిని గమనించిన కలెక్టర్ స్వయంగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు.తన కుమారులు తనను వేధిస్తున్నారని మల్లవ్వ విన్నవించగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మహిళా సంక్షేమ శాఖ అధికారిణి సరస్వతిని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అధికారులు గ్రామానికి వెళ్లి విచారణ నిర్వహించి, కుమారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో మల్లవ్వ సమస్యకు పరిష్కారం లభించింది.

ఘనంగా మూడవ రోజు వార్డుల సభ

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక వార్డుల సభలు జరిగాయి. సోమవారం మూడవ రోజు తీగలగుట్ట పల్లి, వల్లంపహాడ్, దుర్గెడ్, కిసాన్ నగర్, సుభాష్ నగర్, సాహితి నగర్, అంబేడ్కర్ నగర్, ఖాన్ పుర, హుస్సేన్ పుర ప్రాంతాల పరిదిలోని 1 వ డివిజన్ నుండి 4 వ డివిజన్, 26 వ డివిజన్ నుండి 33 వ డివిజన్ వరకు, 53,54,55,65,66 కు సంబంధించిన ప్రజలతో ప్రత్యేక వార్డుల సభ జరిగింది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంబంధిత డివిజన్ల కార్పోరేటర్ల సమక్షంలో వార్డుల వారిగా ప్రజల సమస్యలు వాటి పరిష్కారం, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో నగరపాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోయే కార్యక్రమాలు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ విభాగాల వారిగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన పరిచారు. మానేరు డ్యాంలో నీటి మట్టం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో దినం తప్పి దినం నీటి సరఫరా, విలీన గ్రామాల డివిజన్లకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రస్తావించారు. విలీన గ్రామాల డివిజన్లకు మంచి నీటి సరఫరా సమస్య శాశ్వత పరిష్కారం కోసం అమృత్ పథకంలో మంచి నీటి పైపు లైన్లు, రిజర్వాయర్ల నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. సంబంధిత 15 డివిజన్ల అభివృద్ధికి యూఐడీఎఫ్ పథకంలో 12 కోట్ల రూపాయల నిధులు కేటాయించి త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ముందస్తు ప్రణాళికలు చేపట్టామని తెలిపారు. భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ అర్బన్ చాలేంజ్ ఫండ్ స్కీంలో 840 కోట్లతో నగర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన డిపిఆర్ ను రూపొందించినట్లు తెలిపారు. యూఐడీఎఫ్ పథకంలో నగర వ్యాప్తంగా అన్ని డివిజన్ల లలో అభివృద్ధి పనుల కోసం 50 కోట్ల నిధులను కేటాయించి టెండర్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. 66 డివిజన్ల లో అభివృద్ధి పనులు చేపట్టి కరీంనగర్ నగరపాలక సంస్థను సుందర నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ప్రజల దరఖాస్తులను అధికారులు పరిష్కరించాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను నిరుపేదలకు త్వరగా మంజూరు చేసేలా, పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని లాగిన్ రాగానే ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వానికి పంపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలన్నారు. క్యాన్సర్ కు కారణం అవుతున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని, పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలని పిలుపు నిచ్చారు. నగర పరిసరాల పరిశుభ్రత... పచ్చదనం పెంచడంలో ప్రజలు స్వచ్ఛంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొదటి విడుత 1500 గృహాలను మంజూరు చేయడం జరిగిందని, అవి వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. రెండో విడుతలో 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, సంబంధిత డివిజన్ల కార్పోరేటర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో ప్రజావాణి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

నగర ప్రజల సమస్యలు పరిష్కరించడంలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి వేదికగా సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సువార్త, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్ నగరంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కి పలు సెక్షన్లకు సంబంధించి మొత్తం 19 దరఖాస్తులు రావడం జరిగింది. ఇందులో ఇంజనీరింగ్ 3,టౌన్ ప్లానింగ్ 9, రెవెన్యూ 1, పెన్షన్ 2, పారిశుధ్యం 4 చొప్పున రావడం జరిగింది. అక్రమ భవన నిర్మాణాలు,



రోడ్లు, మురుగు నీరు, పెన్షన్లు, హౌజ్ నెంబర్ తదితర సమస్యల పై దరఖాస్తులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి వేణు, వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, సూపరింటెండెంట్ సునీల్, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:ప్రగతిశీల నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (రీజిస్ట్రేషన్ నంబర్ 158 /18) రాష్ట్ర కార్యదర్శి గొరై లక్ష్మక్క, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొగ్గుల జమున ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ జిల్లాలో నూతనకమిటీ ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కమిటీ సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా దారం శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులుగా సంగెం లక్ష్మణరావు, జేసీ చైర్మన్ బొగ్గుల మల్లేషమును ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా లంక రామచంద్రిక, కోశాధికారిగా ముదుసాని లత, ప్రధాన కార్యదర్శిగా మంజుల, ఉప అధ్యక్షులుగా పుష్ప, వసంత, మానస ,జిల్లాసహాయ కార్యదర్శులుగా మమత, లత, అశ్లేష,రాజేశ్వరి,మానస, రేవతి, లక్ష్మీ,శోభ,సునీత లను ఎన్నుకోవడం జరిగిం దని తెలిపారు. కేజీబీవీల నాన్ టీచింగ్ సభ్యులం దరూ కలిసి విజయ వంతం చేశారని పేర్కొన్నారు.



కరీంనగర్ వార్త



భూ కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు!

-ప్రజావాణిలో విన్నవించిన

మన్నెంపల్లి పంచాయతీ పాలకవర్గం

-తక్షణం విచారణ జరపాలని పాలనాధికారి ఆదేశం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తిమ్మాపూర్ మండలంమన్నెంపల్లి గ్రామంలో గత 45 సంవత్సరాల క్రితం మా గ్రామస్తులందరూ చందా వేసుకుని వైద్య సదుపాయం నిమిత్తం కొనుగోలు చేసుకున్న భూమి (డీఎంహెచ్‌వో పేరు మీద రిజిస్ట్రేషన్ కాబడిన) సర్వే నంబర్ 6 లో ఎకరం భూమిని కొందరు కబ్జా చేస్తున్నారు. దీనిపై గతంలో తహసీల్దార్ కార్యాలయంలో సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్‌తోపాటు పంచాయతీ పాలకవర్గం ఫిర్యాదు చేసింది. సర్వే చేసిన అధికారులు కబ్జాను తొలగించడం లేదు. హద్దులు ఏర్పాటు చేయడం లేదు. దీంతో తాజాగా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. 3 గుంటల స్థలం కబ్జా అయినట్లు రెవెన్యూ అధికారులు నిర్ధారించారని, దీని విలువ రూ.50 లక్షలకుపైగానేఉంటుందని తెలిపారు. భూమిని అన్యాక్రాంతము చేసిన వ్యక్తి నుండి తిరిగి గ్రామస్తులకు అప్పగించి హద్దులు ఏర్పాటు చేయించాలని సర్పంచ్ సునీతఅనిల్‌గౌడ్‌తోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు కోరారు.

విచారణకు కలెక్టర్ ఆదేశం..

గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నిజ నిర్ధారణ చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా స్వశక్తి మహిళా సంఘాలకు 553 బస్సులను సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేయనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కరీంనగర్ జిల్లాకు కేటాయించిన 16 బస్సులను మహిళా సంఘాలకు సీఎం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి మండల సమాఖ్య నుంచి 50 మంది స్వశక్తి మహిళా సంఘ సభ్యులు సభకు హాజరయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళల ప్రయాణం, భోజనం, ఇతర సౌకర్యాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తనాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్‌డీఓ గీత, అదనపు డీఆర్‌డీఓ రవికుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, ఆర్టీసీ డిపో మేనేజర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే వార్డు సభల నిర్వహణ

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికే వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 7,22,27,30 వార్డులలో నిర్వహించిన వార్డు సభలలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 5,7,17,22,27,30 వార్డులకు గాను నిర్వహించిన వార్డు సభలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మన ఇల్లు ఎలా శుభ్రంగా ఉంటుందో మన పరిసరాలు అలాగే శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మన ఇంట్లో వెలువడినటువంటి చెత్త చెదారం తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి సంబంధిత చెత్త బండికి ఇవ్వాలని కోరారు.వర్షాకాలం దృష్ట్యా కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్ డ్రైన్ లో వేయవద్దని కోరారు. అలాగే మన పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పలువురికి ఆదర్శంగా నిలవాలని అమ్మ మనకు జన్మనిస్తే మొక్కలు మనకు పునర్జన్మనిస్తాయని తెలిపారు. వార్డు సభలో పలు అంశాలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు,2026. "జల్ సంచయ్‌జల్ భగీధారీ" కింద రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణం. డ్రైన్ల పూడికతీత, శుభ్రపరచడం,రుతుపవనాల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళిక,త్రాగునీటి సరఫరా నిర్వహణ, నీటి నిల్వ నివారణ, పారిశుధ్యం, రోడ్ల నిర్వహణ, వీధి దీపాలు, మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలు ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడీలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాలు పిల్లలకు ఆరోగ్యాన్ని



అందించే పౌష్టికాహారం పిల్లల ఎదుగుదల సంబంధించిన విషయాలు తల్లికి సంబంధించిన విషయాలు వివరించారు.ఎన్సీడిసీఎల్ ఏఈ మాట్లాడుతూ విద్యుత్ కి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండడానికి సంబంధిత వార్డుకు లైన్మెన్, జేఎల్ఎం అందుబాటులో ఉన్నారని తెలిపారు, ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ ఎండ క్నాల వడదెబ్బతో ఎవరైనా మరణించినట్లయితే సంబంధిత ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం చేయించాలని అలాగే రోజువారీగా ఎండ సమయంలో బయటికి వెళ్లిన విధిగా నీరు త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, కౌన్సిలర్లు యాట్ల సునీతఅశోక్,ఫిరోజ్, బత్తుల లక్ష్మణ్, మంద రాధ,శీలం శ్రీనివాస్, చంద రాజు, సి ఎల్ ఆర్ పి,ఆర్ పి లు, సిపిడిఎల్ ఏఈ, ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు ,ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు,ఏఎల్ఎం, జేఎల్ఎం, వార్డుల పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 11న తలపెట్టిన రైతు సమ్మేళనం విజయవంతం చేయండి

సమ్మేళనానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరు

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: రైతాంగానికి మేలు చేసే ప్రకృతి వ్యవసాయం కోసం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 11న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన రైతు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు . సోమవారం రోజున జమ్మికుంటలో స్థానిక బిజెపి నేతలతో రైతు సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించి, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం (నాచురల్ ఫార్మింగ్) వైపు రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూసారాన్ని కాపాడుకుంటూ, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని తెలిపారు. జమ్మికుంటలో జరిగే రైతు సమ్మేళన కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు వెంకటరమణరెడ్డి, హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, తుర్పాటి రాజు, కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఆకుల రాజేందర్, ఒజ్జా శ్రీనివాస్, పుప్పాల రఘు, కైలాసకొటి గణేష్, ప్రశాంత్, ఆడువాల శ్రీధర్, కౌన్సిలర్లు కొలకాని రాజకుమారి, తుర్పాటి చందనశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు



జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త: జమ్మికుంటలోని మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాలలో చోటుచేసుకున్న వరుస అక్రమాలు, దారుణ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన జిల్లా కలెక్టర్‌ను కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ... పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద సుమారు 100 మంది విద్యార్థులు చదువుతున్నారని, అయితే ప్రభుత్వం ఉచితంగా కల్పించాల్సిన పుస్తకాలు, బ్యాగులు తదితర సౌకర్యాలను అందించకుండా, యాజమాన్యం వారి తల్లిదండ్రుల నుంచే అక్రమంగా డబ్బులు వసూలు చేస్తోందని ఆరోపించారు. గత ఏడాది నవంబర్ 4న పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు యాజమాన్య వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని, దీనిపై సామాజిక సంక్షేమ, బాలల సంక్షేమ శాఖ అధికారులు విచారణ కూడా నిర్వహించారని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక విద్యార్థినిపై పాఠశాల యాజమాన్యానికి చెందిన వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయాన్ని ఆయన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు, ఘటనలు వెలుగు లోకి వచ్చినా సంబంధిత శాఖల అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే విచారణ చేపట్టి పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఈ పాఠశాలకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద కొత్త సీట్ల కేటాయింపును తక్షణమే నిలిపివేయాలని కలెక్టర్‌ను కోరారు.

పలు వార్డుల్లో వార్డు సభలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్ పట్టణంలో 3,4,5,6,19,20,27వ వార్డుల్లో వార్డు సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కమిషనర్ బి. కిషన్, కౌన్సిలర్లు సొల్లు సునీత, గందె శ్రీనివాస్, దామెర అనూష, బండ సింధుజ, కోయల్కార్ భారతి, ప్రతాప తార, మేనేజర్ భూపాల్ రెడ్డి, కిరణ్, వినయ్, సాయి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమ్య రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



6 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక.... నేడు బహిరంగ వేలం

వీణవంక మండలంలోని వివిధ గ్రామాల మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ పోలీస్ ల చేత పట్టు బడి కోర్టు ద్వారా రిలీజ్ చేసిన ఆరు ట్రాక్టర్ల ఇసుక ను బుధవారం బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల వారు ఒక త్రిప్పుకు 1800 రూపాయలను డిపాజిట్ చేయవలసి ఉంటుందని ఆయన వివరించాడు.

వెన్నంపల్లిలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో కొంపెల్లి రాధమ్మ, ఎర్ర మల్లారెడ్డి జ్ఞాపకార్థం కేపీఆర్ మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్ లో ఘనపూర్ - వెన్నంపల్లి గ్రామాల మధ్య జరగగా ఆటలో వెన్నంపల్లి జట్టు ఏడు పరుగులతో విజయం సాధించింది. ముఖ్య అతిథిగా మాజీ పిఏసిఎస్ చైర్మన్ సారబుద్ల రాజిరెడ్డి పాల్గొని విజేతలకు 8 వేల రూపాయలు, పరాజితులకు 3 వేల రూపాయలు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ టోర్నమెంట్ కి స్పాన్సర్లు కొంపల్లి ప్రశాంత్ రెడ్డి, 10 వ వార్డు సభ్యులు వెన్నంపల్లి స్పాన్సర్ చేశారు.

హుజురాబాద్ పాత మార్కెట్ వ్యాపారుల ఆవేదన...

-- సమస్య పరిష్కారానికి చైర్ పర్సన్ హామీ



హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ 27వ వార్డులో జరిగిన ప్రజా పాలన వార్డు సభలో పాత కూరగాయల మార్కెట్ వ్యాపారులు తమ బాధలను మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసినికి విన్నవించుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న పాత మార్కెట్ వేరే ప్రాంతానికి తరలిపోవడం వల్ల, అలాగే కోటి 20 లక్షలతో నిర్మించిన రైతు బజార్‌లో మార్కెట్ నిర్వహణ జరగకపోవడం వల్ల తాము పూర్తిగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జమ్మికుంట రోడ్డుపై వ్యాపారాలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే కొత్త పాలకవర్గం స్పందించి పాత స్థలంలోనే మార్కెట్ నడిచేలా చూడాలని కోరారు. వ్యాపారుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్ పర్సన్ సుహాసిని, త్వరలోనే అందరితో చర్చించి పాత మార్కెట్ స్థలంలోనే తిరిగి మార్కెట్, అంగడి నిర్వహించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలి

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

శాంతినగర్‌లో బస్ స్టాప్, రేషన్ షాప్ ఏర్పాటు చేస్తామని చైర్మన్ ప్రకటన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 21వ వార్డులో వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య హాజరై ప్రసంగించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇండ్లలో ప్రతిరోజు వెళ్లే చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, దయచేసి మురికి కాలువలో వేయవద్దని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, వార్డులో ఎలక్ట్రికల్ ఇనుప స్తంభాలు ఉంటే కరెంటు సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. అలాగే శాంతినగర్ కాలనీవాసులు ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ మరియు రేషన్ షాప్ కావాలని కోరగా, ఆర్టీసీ అధికారియోంతో (అధికారులతో) ఇదివరకే మాట్లాడటం జరిగిందని, 1 రెండు రోజుల్లో



శాంతినగర్ పెట్రోల్ పంపు వద్ద రిక్వెస్ట్ ఆర్టీసీ బస్ స్టాప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వచ్చే నెల నుండి రేషన్ షాప్ సబ్ రిజిస్ట్రేషన్ వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కింద ఇంటి యజమాని సహజంగా కానీ ప్రమాదవశాత్తు చనిపోయినట్లయితే ఆ కుటుంబానికి ప్రభుత్వం తరఫున 20,000 రూపాయలు అందజేయడం జరుగుతుందని, అందుకు 1 డెత్ సర్టిఫికెట్, 2 రేషన్ కార్డ్, 3 ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, 4 బ్యాంక్ పాస్ బుక్ సమర్పించాలన్నారు. వడదెబ్బ కారణంగా ఎవరైనా చనిపోయినట్లయితే వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున 4 లక్షల రూపాయలు అందజేస్తామని, అందుకు 1 ఎఫఐఆర్ కాపీ, 2 పోస్టుమార్టం రిపోర్ట్, 3 ఆధార్ కార్డ్, 4 రేషన్ కార్డ్, 5 ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, 6 బ్యాంక్ పాస్ బుక్ మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డు ఆఫీసర్లు కుమార్, సాయి చరణ్, ఆర్పీ అజిత, ఓబీ స్వప్న, ఆశ వర్కర్ జ్యోతి, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లో భాగంగా సోమవారం స్థానిక విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 6, 7, 8వ వార్డుల వార్డు సభలో ఆయన మాట్లాడారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తడి చెత్త-పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం, నిల్వ నీరు లేకుండా చూడడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. నాలాల పూడికతీత, ఇంకుడు గుంతల ఏర్పాటు, తాగునీటి నాణ్యత పరీక్షలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా



వివిధ వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వివరించారు. ఓటర్ల జాబితా సవరణ కొనసాగుతున్నందున ప్రతి ఒక్కరూ తమ ఓట్ల మ్యాపింగ్ చేసుకోవాలని రెవెన్యూ అధికారులు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పోల్ షిఫ్టింగ్, ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి, లూజ్ లైన్ల తొలగింపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లయ్య, ఊట్ల వరప్రదీప్, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, వైద్య, విద్యుత్, మెప్మా, మున్సిపల్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్టులు, గ్రేడింగ్ సర్టిఫికెట్ల ప్రదానం

గోదావరిఖని, ప్రభాత వార్త:పట్టణంలోని అన్నపూర్ణ భవన్‌లో ఒకినావా



మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, ఒకినావా రెడ్ డ్రాగన్ కరాటే ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్ట్‌లు, గ్రేడింగ్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రేడింగ్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన 30 మంది విద్యార్థులకు బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ షిహాన్ మొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కరాటే నైపుణ్యాలు ఆకట్టుకున్నాయని అన్నారు. నేటి సమాజంలో విద్యతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు కూడా అవసరమని, యువత క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబర్చి గోదావరిఖనికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఆకాంక్షించారు.ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ మొండయ్య మాట్లాడుతూ కరాటే శిక్షణ కేవలం ఆత్మరక్షణకే పరిమితం కాదని, వ్యక్తిత్వ వికాసం, మానసిక దృఢత్వం, నాయకత్వ లక్షణాల పెంపుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె. మొండయ్య గత నాలుగు దశాబ్దాలుగా గోదావరిఖని, పరిసర ప్రాంతాల్లో కరాటే శిక్షణ అందిస్తూ క్రీడాభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన శిక్షణలో తీర్చిదిద్దబడిన విద్యార్థులు ఇప్పటివరకు 2 వేలకుపైగా పతకాలు సాధించి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోనూ కరాటే శిక్షణను విస్తరింపజేస్తూ యువతలో ఆత్మరక్షణపై అవగాహన కల్పించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ మాస్టర్లు, శిక్షకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయాలతో ఒకినావా రెడ్ డ్రాగన్ కరాటే ఇన్‌స్టిట్యూట్ మరో మైలురాయిని చేరుకుందని నిర్వాహకులు తెలిపారు.

మానవాళి మనుగడకే ప్రమాదం ఎల్ నినో

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:మానవాళి మనుగడకే ప్రమాదం ఎలినోవా అని మొట్లపల్లి సర్పంచ్ తులం మనోహర్ రావు అన్నారు ప్రజాపాలన ప్రగతి నివేదిక లో భాగంగా ఎల్ నీ నో ప్రభావం వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధు లు, విద్యుత్ సమస్యలు ఎస్ ఎల్ ఆర్ తదితర సమస్యలపై గ్రామస్తులకు ఆయన అవగాహన సోమవారం కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు నివసించే



ఇండ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకో వాలని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో జిపిఓ స్వాతి ఏఈఓ స్పందన వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు లో ఉప సర్పంచ్ సుమలత పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి జిపిఓ స్వాతి ఏఈఓ స్పందన వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పెద్దపల్లి వార్త

గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

పెద్దపల్లి ఎస్సై మల్లేష్ హెచ్చరిక

నిట్టూరు గ్రామంలో గంజాయి, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



గ్రామాలలో కక్షలను రేకెత్తిస్తూ గొడవలు, వైషమ్యాలు సృష్టించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. సోమవారం పెద్దపల్లి ఎస్సై తమ సిబ్బందితో కలిసి నిట్టూరు గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల కాలంలో గ్రామంలో జరుగుతున్న పరిణామాలను, వివిధ వర్గాల మధ్య నెలకొంటున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా గ్రామస్థులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజానికి పీడకలగా మారిన గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయాల పట్ల యువత, తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల రవాణా లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.ప్రస్తుతం పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటిపిలు ఎవరికీ చెప్పవద్దని ఎస్సై సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని వివరించారు. గ్రామంలో వివిధ వర్గాల మధ్య ఎలాంటి ఘర్షణలు, విభేదాలు తలెత్తకుండా అందరూ సామరస్యంగా, నిష్పక్షపాతంగా మెలగాలని కోరారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం నిష్ఠతో, నిరంతరం పనిచేస్తారని భరోసా ఇచ్చారు. గొడవలు సృష్టించే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, శాంతికి విఘాతం కలిగించే వ్యక్తులను చట్టప్రకారం బైండోవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా లేదా జైలు శిక్ష తప్పదన్నారు. గ్రామాలలోని ప్రజలందరూ ఈ విషయాలను గమనించి, ఎలాంటి గొడవలకు, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రశాంత వాతావరణానికి సహకరించాలని ఎస్సై సూచించారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా గ్రామ సభలు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ వేల్పుల రమేష్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో సర్పంచ్ వేల్పుల రమేష్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ సోమవారం జరిగింది. సభకు ఇంజనీర్ మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ వ్యవసాయ శాఖ నుండి ఎఇఓ, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్, వివిధ డిపార్ట్మెంట్ల నుండి అధికారులు, గ్రామస్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ అట్ల కుమార్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వ్యవసాయ అధికారులు ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ వారు సమగ్ర ఓటర్ జాబితా సవరణ పై అవగాహన కల్పించారు. విద్యుత్ శాఖ వారు రాబోవు వర్షాకాలంలో ఎదురయ్య విద్యుత్ సంబంధిత సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం చర్చించడం జరిగింది. ఇరిగేషన్ శాఖ వారు గ్రామంలో చెరువులు, కుంటల మత్తడి, తూముల ప్రతిష్టతపై చర్చించడం జరిగింది. ఇవే కాకుండా ఘన వ్యర్థ నిర్వహణ నియమావళి 2026 గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించడం జరిగింది.

నిరసనలో ప్రత్యేకత చాటుతున్న చొప్పదండి కాంగ్రెస్ నేతలు

చొప్పదండి,ప్రభాతవార్త:



మోడీకి హటావో దేశ్ కి బచావో కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం చెందిన నేతలు తరలివెళ్లి వారి ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ మేరకు కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, మున్సిపల్ చైర్ పర్సన్ కడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరిమల మానస గంగయ్య, మండల కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు గుర్రం సుజిత్ రెడ్డి, కౌన్సిలర్లు కొత్త సునీత అశోక్, కనుమల రాజశేఖర్, వడ్లూరు అనూష శ్యాంసుందర్, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, మొత్తం రాజేశ్వరి తిరుపతి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మునగాల చందు, పల్లాల కృష్ణ హరి, పెద్ది రాజేందర్, నేర్మట్ల మల్లేశం, మహేష్ను మల్లేశం, బొడిగె శ్రీనివాస్, చాంద్ పాషా తో పాటు పలువురు పాల్గొన్నారు.

పెద్ద కుర్మపల్లిలో ఘనంగా బడిబాట

చొప్పదండి,ప్రభాతవార్త:



బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం చొప్పదండి మండల పరిధిలోని పెద్ద కురుమ పల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎంపీపీ ఎస్ పెద్ద కురుమ పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రేవతి ఆధ్వర్యంలో గ్రామంలోని వీధివీధిన తిరుగుతూ గ్రామస్తులను కలిసి ప్రభుత్వ విద్యార్థుల కోసం బడిలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ముఖ్యంగా గత సంవత్సరం పాఠశాల గోడల మీద బొమ్మలతో పెయింట్ వేయడం జరిగిందని, తద్వారా విద్యార్థులు సులభంగా విద్యను అభ్యసించేందుకు వీలు కలిగిందని తెలిపారు. అలాగే దాతల ద్వారా పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రేవతి తెలిపింది. గత విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో 20 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందే విధంగా కృషి చేయడం జరిగిందని అలాగే ఈ విద్యా సంవత్సరం గ్రామ సర్పంచ్ ఎం సుగుణ, ఉప సర్పంచ్ జలజ, కార్యదర్శి సల్మాన్ ఖాన్, ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల విద్యార్థుల సంఖ్య 40 కి పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, ఉప సర్పంచ్ జలజ రాజేశం, కార్యదర్శి సల్మాన్ ఖాన్, ఉపాధ్యాయురాలు ఎస్ పద్మ, అంగన్వాడీ టీచర్ సుజాత, సి ఆర్ పి వీరేశం తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

రామడుగు ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన పల్లాటి చంద్రయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతున్నారు. కాగా ఇట్టి పరిస్థితి ని ఇదే గ్రామానికి చెందిన తోట సత్యం అమెరికా స్థిరపడగా కర్నె శ్రీనివాస్.తోట సత్యం కు విషయం తెలపడం తో దీనికి వారు వెంటనే స్పందించి ఇరువై వెయ్యిల రూపాయలు ఆర్థిక సాయం చేశారు .ఈ కార్యక్రమంలో చందా అనిల్, కర్ణ శ్రీనివాస్,జెట్టిపెల్లి అశోక్,సిరిగిరి వెంకటేష్, సముద్రాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



కొండగట్టు అంజన్న ఆలయంలో ఘనంగా జ్యేష్టాభిషేకం

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో సోమవారం జ్యేష్టాభిషేకం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలు మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు,108 పవిత్ర కలశాలతో పాటు పంచామృత అభిషేకాలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఆలయ ఈవో అంజన రెడ్డి అర్చకులు అధికారులు వేద పండితులు పాల్గొన్నారు,

ముత్యంపేటలో రజక సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామంలో నిర్మించిన రజక సంఘం భవనాన్ని సోమవారం సాయంత్రం కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, కార్యక్రమంలో ముత్యంపేట గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి ఉపసర్పంచ్ ముత్యంరెడ్డి తో పాటు వార్డు సభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే పర్యవేక్షణతో వేగంగా ధాన్యం సేకరణ

మల్యాల /ప్రభాతవార్త



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల మల్యాల , కొడిమ్యాల మండలాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ వేగంగా జరిగిందని మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం జరిగింది, గతంలో కంటే ఈసారి దాన్ని దిగబడి ఎక్కువ వచ్చిందనీ, సేకరణలో కొంత జాప్యం జరిగినప్పటికీ ఎమ్మెల్యే మేడిపల్లి కేంద్రాలను పరిశీలతో పాటు ఎప్పటికప్పుడు ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపడం జరిగిందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంక్షేమానికి పాటుపడుతుందని, రైతు పక్షపాతిగా ప్రభుత్వం రైతు కోసం వెన్నంటి ఉంటుందని పేర్కొన్నారు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ,డైరెక్టర్లు, స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు,

మున్సిపల్ కమిషనర్ గా రాఘవేంద్ర

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ గా రాఘవేంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ధర్మపురి మున్సిపల్ కమిషనర్ కోరుట్ల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా పని చేయగా, వనపర్తి మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన రాఘవేంద్ర కోరుట్ల కు బదిలీపై వచ్చారు.





పట్టణ ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

12వ వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం చొప్పదండి పట్టణంలోని 12, 13 వార్డులలో కౌన్సిలర్లు మొత్తం రాజేశ్వరి తిరుపతి, జిట్టా మంగా కుమార్ల నేతృత్వంలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సభలకు మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, పరిపాలనాధికారిగా కమిషనర్ కీర్తి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ మొత్తం రాజేశ్వరి తిరుపతి మాట్లాడుతూ వార్డులలో ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని, బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి చెత్తను వేయకూడదని కోరారు. చైర్ పర్సన్ వడ్ల రి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో నాలుగు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. ఆకుపచ్చ డబ్బా యందు తడి చెత్త, నీలిరంగు డబ్బా యందు ప్రమాదకరమైన చెత్త వేయాల్సిందిగా, ఏంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటో లకు మాత్రమే ఇవ్వాల్సిందిగా కోరారు. పట్టణ ప్రజలు ఎవరు కూడా చెత్తను డ్రైనేజీలో గాని, బహిరంగ ప్రదేశాల్లో గాని వేయరాదని ఇలా వేసిన వారిపై సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు 2026 ప్రకారం జరిమాణ విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య జ్యోత్స్న, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి, వ్యవసాయ అధికారి, ఆరోగ్య అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్పందించిన కౌన్సిలర్ తొలగించిన దుర్గంధం

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని తొమ్మిదవ వార్డులో డ్రైనేజీ నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుండడంతో వార్డు ప్రజలు 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన రాజేందర్ రెడ్డి ప్రొక్లైన్స్ సహాయంతో యుద్ధ ప్రాతిపదికన సిల్ట్, చెత్త తో నిండిపోయిన మొత్తాన్ని బయటికి తీయించి పూర్తిగా అక్కడనుండి తరలించే వరకు అక్కడే ఉండి కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి సమస్యను పరిష్కరించారు. సమస్యను చెప్పగానే తక్షణమే స్పందించి మురుగునీటి కాలువదుర్గందాన్ని పూర్తిగా తొలగించిన కౌన్సిలర్ రాజేందర్రెడ్డిని వార్డు ప్రజలు అభినందించారు.

ఆరో వార్డులో నేటి సమస్యను పరిష్కరించండి

చొప్పదండి,ప్రభాతవార్త:

పట్టణంలోని ఆరో వార్డులో రైతు వేదిక వద్ద నిర్వహించిన వార్డు సభలో చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో నీటి సమస్యను తొలగించాలని, డ్రైనేజీ సమస్యను కూడా పరిష్కరించాలని వాడు ప్రజలు సోమవారం మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్ ఒలగొత్తుల సురేష్ లకు వినతి పత్రం అందజేశారు. తప్పకుండా వాడు పరిధిలోని నీటి సమస్యను పరిష్కరించడంతోపాటు డ్రైనేజీ సమస్యను కూడా సత్వరంగా పరిష్కరిస్తామని అధికారులు, కౌన్సిలర్ వాడు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి అరవింద్, కల్లేపల్లి ఏవన్, సాతర్ల ప్రశాంత్, వడ్లూరి శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.



నకిలీ పత్రాల కలకలం..!

ఆస్తి కోసం అడ్డదారులు

తహసిల్దార్ సంతకం ఫోర్జరీ

సనుగులలో వెలుగు చూసిన నకిలీ పత్రాల తయారీ

చందుర్తి / ప్రభాతవార్త:

ఆస్తిని దక్కించుకోవాలని అత్యాశతో ఓ వ్యక్తి అడ్డదారులు తొక్కాడు. ఏకంగా మండల మేజిస్ట్రేట్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ధ్రువపత్రాల తయారీకి తెగబడ్డాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూడడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. తయారీకి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన పులి శ్రీకాంత్ ఇంటి ఆస్తి మార్పిడి కోసం బ్రోకర్ ను ఆశ్రయించి నకిలీ ధ్రువీకర పత్రాన్ని సంపాదించి గ్రామంలో ఇద్దరు అన్నదమ్ములకు సంబంధించిన ఇంటిని వేములవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శ్రీకాంత్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు, విషయాన్ని తెలుసుకున్న సోదరుడు పులి నవీన్ ఆర్టిఏ చట్టం ద్వారా నకిలీ సర్టిఫికెట్లను తయారుచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చందుర్తి తాహా సిల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, 2022 సంవత్సరంలో తాహా సిల్దార్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం పొందినట్లు సర్టిఫికెట్ రూపొందించారు, వాస్తవానికి ఇట్టి రికార్డు చందుర్తి తాసిల్దార్ కార్యాలయంలో లేకపోవడంతో అసలు విషయం బయటపడింది, దీనికి తోడు పులి నవీన్ తండ్రి శ్రీనివాస్ 2016లో మృతి చెందినట్లు , తల్లి లక్ష్మి 2023లో మృతిచెందినట్లు సనుగుల గ్రామపంచాయతీ నుండి మరణ ధ్రువీకరణ పత్రాలలో పొందారు, ఇద్దరి మరణం మధ్య ఎనిమిది సంవత్సరాల తేడా ఉండడంతో ఇట్టి సర్టిఫికెట్లపై ఒకే కార్యదర్శి సంతకాలు ఉన్నాయి, ఈ సర్టిఫికెట్లను ప్రస్తుత కార్యదర్శి అనిల్ చూసి నకిలివిగా ధ్రువీకరించారు, ఆస్తి మార్పిడి కోసం వేములవాడలో ఓ బ్రోకర్ ను ఆశ్రయించి నకిలీ ముద్రలతో మరణ ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ దృవీకరణ సర్టిఫికెట్ పొందినట్లు గ్రామంలో చర్చ జరుగుతుంది, ఈ విషయమైనా చందుర్తి తాహాసిల్దార్ భూపతిని వివరణ కోరగా ఈ కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం చందుర్తి తాసిల్దార్ కార్యాలయం నుండి జారీ చేయలేదని దృవీకరించారు, అలాగే పంచాయతీ కార్యదర్శి అనిల్ వివరకోరగా మరణ ధ్రువీకరణ పత్రాలు గ్రామపంచాయతీ నుండి జారీ చేయలేదని తెలిపారు, ఏది ఏమైనా నకిలీ ధ్రువీకరణ పత్రాలతో సనుగుల గ్రామంలో ఇంటి ఆస్తినే మార్చేశారు, ఈ సంఘటనపై బాధితుడు నవీన్ చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గతంలో చందుర్తి మండలం జోగాపూర్, నర్సింగాపూర్ గ్రామాలలో కూడా నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి ఆస్తి మార్పిడి చేయడంతో పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి, నకిలీ సర్టిఫికెట్లను తయారు చేస్తున్న ముఠాను గుర్తించి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.



కుటుంభ సభ్యుల ధృవీకరణ పత్రము

సంబంధిత గ్రామ పరిపాలన అధికారి మరుయు మండల రెవెన్యూ పరిశీలకులు చందుర్తి గారి నివేదికల ఆధారముగా కీ.శే. శ్రీ/శ్రీమతి పులి శ్రీనివాస్ తండ్రి కిష్టయ్య గ్రామము: సనుగుల, మం॥ చందుర్తి గారు తేది 18-07-2016 (అక్షాల పద్దెనిమిది తేది ఏడవ నెల రెండు వేయిల పదహారు సంవత్సరము) రోజున మరణించినారు. ఇవన, మరణ రిజిష్టర్ నమోదు క్రమ సంఖ్య 30/2022 వారికి ఈ దిగువ చూపిన వారు కుటుంబ సభ్యులుగా ధృవీకరించవైనది.

...ము ...ఖ్య	కుటుంబ సభ్యుల పేర్లు	తండ్రి/భర్త పేరు	వయస్సు	బంధుత్వము	వివాహితుల / అవివాహితుల
1	2	3	4	5	6
1	పులి లక్ష్మి	Wo.Late పులి శ్రీనివాస్	52	భార్య	
2	పులి శ్రీకాంత్	Wo.Late పులి శ్రీనివాస్	31	కుమారుడు	వివాహితుడు

ఈ ధృవపత్రము ఎట్టి భూమి తగాదాలకు, కోర్టు లావాదేవులకు చెల్లనేరదు. మరియు పైన తెలిపిన లావాదేవులకే తప్ప

వర్షంతో తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

-బిజెపి మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి/ ప్రభాతవార్త:

వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చందుర్తి మండలం రామన్న పేట, తిమ్మాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి తడిసిన వరి ధాన్యం ను రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ లతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షంతో తడిసిన ప్రభుత్వం వెంటనే వరి ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పంట పండించ దానికి 4 మాసాలు అయితే,



కాంగ్రెస్ ప్రభుత్వంలో ధాన్యం విక్రయించడానికి 60రోజులు అయిన కొనుగోలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం క్వింటాలు కు 5 కేజీలు తరుగు తీసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం 6కేజీలు తరుగు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మర్రి మల్లేశం, మోత్కుపల్లి రాజశేఖర్, మర్రి రాజు, హనుమయ్య చారి రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గిరిజనుల ధర్నా

చందుర్తి / ప్రభాతవార్త:



చందుర్తి మండలంలోని దేవుని తండా గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని గిరిజనులు ఆర్టీసీ బస్సును అడ్డుకొని సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా దేవుని తండా గ్రామస్తులు మాట్లాడుతూ లింగంపేట నుండి వట్టిమల్ల కు వెళ్లే రోడ్డులో కాలువ నిర్మాణంలో భాగంగా చేపట్టిన బ్రిడ్జి పనులు అర్ధాంతరంగా నిలిపివేశారన్నారు. బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా వదిలేయడంతో బస్సులు లారీలు ఇతర వాహనాలు నడవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో బ్రిడ్జి పనులు పూర్తికాకపోవడంతో దేవుని తండా, చుట్టుపక్కల గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వర్షంతో రోడ్డు బురదమయంగా మారడంతో రోడ్డుపై ప్రయాణించడం నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిలిచిపోయిన బ్రిడ్జి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాస్కర్, భూక్యా తిరుపతి, గూగులోతు రాములు, నూనావత్ రాజు,రాజు, భూపతి, తిరుపతి, బిక్య, రామ, లక్ష్మీ, రంబీ, యువజన సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీకృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనం

- శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త:

ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం, శ్రీ అభినవ విద్యా తీర్థ సదనంలో శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనం నిర్వహించనున్నట్లు శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ తెలిపారు. బుధవారం యాగశాల ప్రవేశం, కలశ ప్రతిష్ట, దేవత ఆహ్వానం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, అలాగే ప్రతి రోజూ ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5:30గంటల వరకు, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 7:30 వరకు హవనం జరుగుతుందని, 16వ తేదీ ఉదయం హవనం పూర్తి, వమా పూర్ణాహుతి, వేద పండితులకు సన్మానం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మామిడిపల్లి వెంకటేశం, చర్లపల్లి సీతారాములు, పురాణం రాము, సువర్ణ చందు, చొప్పకట్ల కార్తీక్ తదితరులున్నారు.

వేములవాడ వార్త

వార్త ఎఫెక్ట్..

లింగంపల్లి మార్కెట్ యార్డులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

-వడ్ల కొనుగోలు జాప్యంపై ఆగ్రహం

-వెంటనే చర్యలకు ఆదేశాలు

-రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



ఎన్ని సార్లు విన్నవించినా మారని అధికార

-వర్షంలో నానిన రైతన్న కష్టం!

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

ములవాడ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఆదివారం కురిసిన వర్షం రైతుల కష్టార్జిత పంటను నీటిపాలు చేసింది. కొనుగోలు లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షపు నీటిలో తడిసిముద్దవగా, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు వచ్చే అవకాశాలపై ముందస్తు కలు ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి రక్షణ చర్యలు ...డంపై రైతులు మండిపడుతున్నారు.కొనుగోలు కేంద్రంలో

వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధాన్యం తడిసిపోవడం, కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై "ఎన్నిసార్లు విన్నవించినా మారని అధికారుల తీరు" అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ సోమవారం పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి లింగంపల్లి మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆదివారం కురిసిన భారీ వర్షానికి తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడే రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యం జరగడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సివిల్ సప్లై అధికారులకు, ఎమ్మార్వోకు ఆదేశాలు జారీ చేశారు.ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇకపై వర్షాల కారణంగా రైతులకు నష్టం కలగకుండా మార్కెట్ యార్డులో తగిన సంఖ్యలో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని, ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం వర్షాకాల పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించి రైతుల ధాన్యాన్ని రక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటనతో రైతుల్లో కొంత ఊరట వ్యక్తమైంది. రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించడం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి బుచ్చిబాబు, డీఎం నరసింహచారి, డీసీఓ రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అబ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారిణి వినీత, ఎమ్మార్వో అబూబకర్, ఆర్ఐ బాలు, జీపీవో సంపత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

చదువుకు చేయూత.. వైద్య విద్య పూర్తి చేసిన సాయి సుధీక్షిత

మాట నిలబెట్టుకున్న సేవా స్ఫూర్తి ఫౌండేషన్.. చివరి విడత సహాయం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పట్టుదలతో వైద్య విద్యను పూర్తి చేసిన విద్యార్థిని సాయి సుధీక్షి తకు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అందించిన సహకారం ఆదర్శంగా నిలిచింది. నీట్‌లో మంచి ర్యాంకు సాధించినప్పటికీ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న సమయంలో ఆమెకు అండగా నిలిచిన ఫౌండేషన్, ఎంబీబీఎస్ పూర్తయ్యే వరకు ప్రతినెలా పాకెట్ మనీ అందిస్తూ తన సామాజిక బాధ్యతను చాటుకుంది.సాయి సుధీక్షి త తండ్రి గద్దల అనిల్‌కుమార్ సామాజిక మాధ్యమాల ద్వారా సహాయం కోరగా స్పందించిన సేవా



స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మడిపెల్లి మల్లేష్, విద్యార్థిని చదువు పూర్తయ్యే వరకు నెలకు రూ.2 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ప్రతి నెలా సహాయం అందిస్తూ వచ్చారు.ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చివరి విడత రూ.2 వేల చెక్కును మడిపెల్లి మల్లేష్ అందజేశారు. ఈ సందర్భంగా గద్దల అనిల్‌కుమార్ మాట్లాడుతూ, తమ కుమార్తె వైద్య విద్య పూర్తయ్యే వరకు నిరంతర సహకారం అందించిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ అందించిన ప్రోత్సాహం తమ కుటుంబానికి ఎంతో ధైర్యాన్నిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజన్ సాంబశివరావు, మడిపెల్లి మల్లేష్ పాల్గొన్నారు

గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామ సభలు



రామగిరి ప్రభాతవార్త: ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం పన్నూర్, నాగ పెళ్లి, ముస్త్యాల, నవాబుపేట్ గ్రామ పంచాయతీ కార్యాలలలో సోమవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలు ఆయా గ్రామ సర్పంచ్ లు చిందం మహేష్, కొండవే ణ దివ్య సుధాకర్, సుంకరి మహేందర్,రోడ్డ మోనిక కుమార్, అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిలుగా మంథని సీఐ, బోల్లపల్లి రాజు, గోదావరిఖని టూ టౌన్ సీఐ ఎన్. ప్రసాదరావు, తాసిల్దార్ పర్నాంది సుమన్, ఎస్సై తాడవేణి శ్రీనివాస్,విద్యుత్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి,ఎం పి ఓ సమ్మిరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ సభలో క్రింది 7 అంశాలపై విస్తృతంగా చర్చించారు:వర్షాకాల సన్నద్ధతసురక్షిత త్రాగునీరు మన వ్యర్థాల నిర్వహణజల సంరక్షణ,వన మహోత్స వంఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్.ఐ.ఆర్.)వరదల నిర్వహణ మరియు భద్రత సంబంధిత శాఖల అధికారులు పై అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంథని సీఐ బోల్లపల్లి రాజు, గోదావరిఖని టూ టౌన్ సీఐ ఎన్, ప్రసాదరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, సైబర్ వేధింపులు వంటి ఘటనలపై వెంటనే ఫిర్యాదు చేయాలని, షీ టీమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని తెలిపారు. ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.అదేవిధంగా ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, నకిలీ వెబ్‌సైట్లు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.సామాజిక మాధ్యమాబాధ్యతాయుత వినియోగం, బాల్య వివాహాల నివారణ, మహిళలు మరియు బాలల రక్షణ, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె. మహేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధు, ఏఈఓలు అరవింద్, నవీన్, మోనిక కేఎల్‌వీ డాక్టర్ నవ్య, రూప, ఉప సర్పంచలు కావేటి మల్లేశ్వరి, బాసినేని వినోద సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శులు, భుఖ్య ప్రేమలత, స్వప్న, శ్యామ్, ఆసియా నిషాతు, జి పి ఓ లు, వెంకటేశ్వర్లు , రజిత, ఏఎన్ఎంలు రాణి, శారద, స్వరూప,వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్





మంథని ప్రభాతవార్త: మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధి లోని 10, 11, 12, 13 వార్డుల వార్డు సభలను చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటాయని ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీరు నివ్వ ఉండకుండా జాగ్రత్త పడాలని భవిష్యత్తులో రక్షితమైన పర్యావరణం కోసం మొక్కలను నాటాలని అన్నారు. అదేవిధంగా త్రాగునీటి నిర్వహణ రోడ్లు వీధి దీపాల సంరక్షణ ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డు ప్రజలకు ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త ప్రత్యేక జాగ్రత్త చెత్తను నాలుగు వర్గాలుగా వేరు చేసి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని సూచించారు.అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు వేముల లక్ష్మి, కుర్ర లింగయ్య, మంథని తహశీల్దార్ అరిఫొద్దిన్ , ఎంఎల్‌హెచ్‌పి శ్రీవాణి , మెప్మా సి ఓ లావణ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ ఛైర్మన్‌గా ఎల్లంకి వంశీధర్

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గము 20262028 సంవత్సరానికి గాను మంథని పట్టణానికి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్ ను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్‌ఛైర్మన్ గా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని ఎల్లంకి వంశీధర్ కు ఆయన అందజేశారు.ఈ రెండు సంవత్సరాల కాల పరిమితిలో మహాసభ అభివృద్ధికి, సంఘ అభ్యున్నతికి సంపూర్ణ సహాయ, సహకారాలు అందించి, ఆర్య వైశ్య జాతి ఆర్థిక, సామాజిక, రాజకీయ వైభవమునకు, మహాసభ సభ్యత్వమును పెంపొందించుటకు కృషి చేయాలని సూచించారు. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నారాయణకు వంశీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు కొమురవెల్లి విజయకుమార్, నటరాజ్ లు పాల్గొన్నారు.

భూదాతకు ఘన సన్మానం చేసిన సర్పంచ్ తహసిల్దార్ ఎంపీడీవో

ఓడెల ప్రభాతవార్త: ఓడెల మండల కేంద్రం లోని హరిపురం రోడ్ వైపు గల రామినేని శంకరయ్య కు సంబంధించిన భూమిలో స్మశాన వాటికను అభివృద్ధి చేసి ఓడెల గ్రామ పంచాయతీ కి అప్పగించిన రామినేని శంకరయ్య ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇంచు భూమి కోసం గొడవపడే సమాజంలో స్వంత భూమిలో స్మశాన వాటిక అభివృద్ధి చేసి గ్రామ అభివృద్ధికి సహకరించడం చాలా గొప్ప విషయం ఈ స్మశాన వాటికకు వారి తల్లిదండ్రుల పేర్లు పెట్టడానికి గ్రామసభ ద్వారా ఆమోదం తెలిపి ఈ రోజు నుండి గ్రామ పంచాయతీ పూర్తి బాధ్యతలు నిర్వహిస్తుందని గ్రామం లో ఎవరైనా దాతలు ఉంటే గ్రామ పంచాయతీ పూర్తిగా సహకరిస్తుందని దాతలు గ్రామ పంచాయతీని సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ తహసిల్దార్ ధీరజ్ ఎంపిడిఓ అనిల్ రెడ్డి కార్యదర్శి వెంకట లక్ష్మణ్ మండల అధికారులు ప్రభుత్వ వైద్యులు గ్రామస్థాయి అధికారులు పాలక వర్గం గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.



మంథని వార్త



వ్యవసాయ అధికారిని సన్మానించిన రైతులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం గుంజపడుగు గ్రామంలో అగ్రికల్చర్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లుతున్న శివకుమార్ ను గ్రామ రైతులు సోమవారం ఘనంగా సన్మాన సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిగా రైతులకు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. శివకుమార్ రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో సలహాలు సూచనలు ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతులకు చేరే విధంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతులు ఊదరి లచ్చయ్య, రేగళ్ల రామన్న, విజయ్, రాజేందర్, రమేష్, రవీందర్, శేఖర్, తిరుపతి, ఓడెలు, బానయ్య, రాజు, మల్లేష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

ఏపిఏ ఏరియా ఇంజినీర్ పదవీ బాధ్యతల స్వీకరణ

రామగిరి ప్రభాతవార్త:



అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజినీర్ గా నియమితులైన వి.దూప్ సింగ్ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావుకు రిపోర్ట్ చేసి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. వారు మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో విధులను నిర్వహిస్తు ఇటీవల జరిగిన బదిలీలలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి

డిసిసి కార్యదర్శి బుచ్చన్న

రామగిరి ప్రభాతవార్త:



ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని డిసిసి కార్యదర్శి బుద్ధార్థి బుచ్చన్న పటేల్ అన్నారు. సోమవారం రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలోనీ ఎల్ 7 కెనాల్ కు ఎన్ ఆర్ ఈజీఎస్ ద్వారా పనులను గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ పనులతో రైతులకు సాగు నీటి ఇబ్బంది లేకుండా చివరి ఆయకట్టుకు సాగు నీరు అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఆరేళ్లి శ్రీనివాస్ మరియు ఉపసర్పంచ్ బుద్ధార్థి విజయ , వార్డ్ సభ్యులు బైరెడ్డి అనూష, సతీష్, మరుకు చంద్రశేఖర్, బావు కత్తెరశాల స్వరూప, కన్నూరి శ్రావణ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎంజాల సతీష్,జూకంటి స్వరూప,జిల్లాల గట్టయ్య, గండ్ల అనీల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూరేళ్ల బంధానికి తలవంపులు

-పరాయి మోజులో పడి కట్టుకున్నోడిని కాటేసిన భార్య
భార్య, ప్రియుడు లీలావినోదాలు భరించలేక
భర్త ఉరి వేసుకుని ఆత్మహత్య
-చితికిన సంసారం.. రోడ్డున పడ్డ కూతుళ్లు
-పియుడి ఇంటి ముందు శవంతో బంధువుల ఆందోళన

ముత్తారం, ప్రభాతవార్త:



నమ్మిన బంధమే నడిరోడ్డుపై పడేసింది. ప్రాణంగా ప్రేమించి పెళ్లాడిన భార్యే వివాహేతర సంబంధానికి కట్టుకున్న భర్తను బలితీసుకుంది. కంటికి రెప్పలా చూసుకున్న భర్తను కాదని, పరాయి వ్యక్తి మోజులో పడి పచ్చని సంసారంలో ఘోర విషాదాన్ని నింపిన ఉదంతం ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో కలకలం రేపింది. స్థానికుల వివరాల ప్రకారం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బండి రాజు (35) కు ఆసిఫాబాద్ ప్రాంతానికి చెందిన శారద అనే మహిళతో సుమారుగా 8 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. పెళ్లయిన కొత్తలో రాజు భార్యను ఎంతో కష్టపడి సాకుతూ, ఏ లోటూ లేకుండా కుటుంబాన్ని చూసుకున్నాడు. కానీ కాలక్రమేణా శారద మనసు మారింది. అదే గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి మండల రమేష్‌తో ఆమెకు పరిచయం ఏర్పడి, అదికాస్తా అక్రమ సంబంధానికి దారితీసింది. పవిత్రమైన పెళ్లి బంధాన్ని కాలరాస్తూ శారద తప్పుడు మార్గంలో పయనించింది. పంచాయితీలు పెట్టినా మారని వైనం.. నరకం చూపించిన శార!భార్య ప్రవర్తనలో మార్పును గమనించిన భర్త రాజు, మొదట నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. సంసారం గుట్టు రచ్చకెక్కకూడదని, పిల్లల భవిష్యత్తు నాశనం కాకూడదని ఎంతో ఓపిగ్గా మందలించాడు. దీనిపై గ్రామ పంచాయితీలు జరిగి పెద్దలు సర్దిచెప్పినా శారదలో ఎలాంటి మార్పు రాలేదు. పైగా తప్పును కప్పిపుచ్చుకోవడానికి భర్తను చులకనగా చూడటం, మానసికంగా వేధించడం మొదలుపెట్టింది. నమ్మిన భార్య చేతిలోనే ఘోరమైన ద్రోహానికి గురవుతున్నానని రాజు లోలోపలే కుంగిపోయాడు. ఈ క్రమంలోనే గత కొద్ది నెలల క్రితం శారద భర్తను వదిలిపెట్టి ఆసిఫాబాద్ వెళ్లిపోయి ఒంటరిగా ఉంటోంది. సమాజంలో తలదించుకోవాల్సిన పరిస్థితి రావడం, కట్టుకున్న భార్య పరాయి వ్యక్తితో సాగిస్తున్న బంధాన్ని భరించలేకపోవడంతో రాజు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. బంధువులు, స్నేహితులకు చెప్పుకోలేక ఒంటరి నరకాన్ని అనుభవించాడు.

-ఉరితాడుకు వేలాడిన జీవితం...
ప్రియుడి ఇంటి ముందు శవంతో రణరంగం!

చివరకు జీవితంపై విరక్తి చెంది, ఇంట్లో ఎవరూ లేని సమయంలో సోమవారం ఉదయం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాను నమ్మిన ప్రేమే తన ప్రాణాలను బలితీసుకుంటుందని ఊహించని ఆ భర్త, కన్నీటి గాథను మిగులుస్తూ అనంత లోకాలకు వెళ్లిపోయాడు. రాజు మృతికి కారణమైన భార్య శారద, ఆమెతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న ప్రియుడు రమేష్‌లను కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజు మృతదేహాన్ని భార్య ప్రియుడైన మండలం రమేష్ ఇంటి ముందు వేసి నిరసనకు దిగారు. క్షణికమైన శారీరక సుఖాల కోసం, ఆకర్షణ కోసం నూరేళ్ల బంధాన్ని రోడ్డున పడేసే ఇలాంటి ఘటనలు పెరిగిపోవడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకరి తప్పు వల్ల ఇంకొకరి ప్రాణం పోవడమే కాకుండా, కన్నబిడ్డలు అనాథలుగా మారడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

ప్రజా పాలన ముగింపు గ్రామసభ

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ముగింపు సందర్భంగా గ్రామసభను సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభ సర్పంచ్ ఆలువాల శంకర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా ఏ ఈ హౌసింగ్ విజయ లక్షి ్మ హాజరై ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా భాగస్వామ్యం గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ కానవేణి జితేందర్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు, అభిప్రాయాలను వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలందరి చురుకైన భాగస్వామ్యంతో గ్రామసభ విజయవంతంగా నిర్వహించబడినట్లు సర్పంచ్ అలువల శంకర్ గారు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త



మండలంలోని జాఫర్ ఖాన్ పేట గ్రామంలో మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అప్పర్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు ఉపాధ్యాయుల బృందం తో గ్రామంలోని ప్రజలను కోరారు బడి బాట కార్యక్రమం లో భాగంగా సోమవారం ఉపాధ్యాయ బృందం గ్రామంలోని వాడవాడల తిరుగుతూ పిల్లల చదువు, క్రమశిక్షణ, లైబ్రరీ, స్పోర్ట్స్,డిజిటల్ ఎడ్యుకేషన్, పేరెంట్ టీచర్స్ మీటింగ్ తదితర విషయాల గురించి ప్రతి ఇంటి కి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు స్థానిక సర్పంచ్ యాదగిరి జోష్ణ శ్రీనివాస్ సహాయంతో ప్రైవేట్ స్కూల్స్ కి వెళ్లే 15మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేయించారు.ఈ కార్యక్రమం లో ,ఉపసర్పంచ్ శ్రావణి శ్రవణ్,వార్డ్ మెంబెర్స్ చిన్ని,ఆనంద్, సాగర్ సుగుణ, చందర్భార్గవి,రాజకుమార్,అజయ్, వెంకటక్క, చైర్మన్ జ్యోతి, సెక్రటరీ శంకర్, ఉపాధ్యాయులు మమత, ఆరోగ్యమ్మ, వసంత, దేవేందర్, రమేష్, స్టూడెంట్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.....

ప్రేమ వేధింపులకు యువతి బలి

జగిత్యాల రూరల్ పరిధిలో విషాదం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామంలో ప్రేమ వేధింపులు తాళలేక సైదు శ్రీలత అనే యువతి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.మృతురాలి తండ్రి సైదు సత్తన్న తెలిపిన వివరాల ప్రకారం సంఘంపల్లి గ్రామానికి చెందిన అంకతి రాజు అనే యువకుడు మృతురాలితో కలిసి పదవ తరగతి చదువుకున్నాడు.ఈ పరిచయంతో సదరు యువకుడు గత కొద్దికాలంగా శ్రీలతకు ఫోన్ చేస్తూ,తనను ప్రేమించాలంటూ,పెళ్లి చేసుకోవాలంటూ మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడు.ఈ క్రమంలో నిందితుడి వేధింపులు మితిమీరడంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీలత,సోమవారం మధ్యాహ్న సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.మృతురాలి తండ్రి సైదు సత్తన్న ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, శవపంచనామా అనంతరం దర్యాప్తు ముమ్మరం చేశారు.

ధర్మపురి వార్త

తిరుమలాపూర్ (పిడి)లో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని తిరుమలాపూర్ (పిడి) గ్రామంలో సోమవారం సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామసభలో చర్చించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మస్కాం అంజి, ఆర్ఐ జీవన్, జీపీ కార్యదర్శి తిరుపతి, జీపీవో జగన్, వార్డు సభ్యులు బి నరేష్, సీహెచ్ తిరుపతి, ఓ లచ్చయ్య, బి లక్షి ్మ, ఎస్‌కే రాఫిక్, ఆశా కార్యకర్త మంగా, అంగన్‌వాడీ టీచర్ హరిత లాల్ బి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

ధర్మపురి,ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నేరెళ్ల గ్రామ సర్పంచ్ కాసారపు బాల గౌడ్ అన్నారు. స్వచ్ఛ గ్రామం సురక్షిత జలవాయు కార్యక్రమంలో భాగంగా మండలంలోని నేరెళ్ల గ్రామపంచాయతీ ఆవరణలో వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులతో కలిసి సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బాలగౌడ్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలంటే మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని కోరారు. అంతకుముందు ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వివిధ శాఖల అధికారులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం..కంటతడి పెట్టిన రైతన్న

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా కురిసిన ఆకాల వర్షానికి అన్నదాత ఆగమ య్యారు. ప్రధానంగా నిజామాబాద్ మార్కెట్ కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు బోరున విలపించారు. తూకం వేసిన ధాన్యం బస్తాల చుట్టూ వర్షపు నీళ్లు నిల్వగా, వరిధాన్యం కుప్పలు తడిసి ముద్దాయి. దీంతో రైతులు ఉదయాన్నే చేరుకుని వర్షపు నీళ్లను తొలగించి, తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టె ప్రయత్నం చేశారు. ప్రభుత్వ నిరక్ష ్యం, అధికారుల అలసత్వం వలనే వర్షాకాలం వచ్చిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తికావడం లేదని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని లేదంటే వరిధాన్యం నీటిపాలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళలకు ఉచిత ఆటో సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో మహిళా సంక్షేమమే ధ్యేయంగా సరికొత్త సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గత ఎన్నికల సందర్భంగా సర్పంచ్ కంటెస్టెడ్ అభ్యర్థి కోల భవాని అరుణ్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ, అంతర్గాం గ్రామంలోని మహిళల కోసం ఉచిత ఆటో ప్రయాణంఖి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ వినూత్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహిళల రవాణా ఇబ్బందులను తొలగించేందుకు ఉద్దేశించిన ఈ ఉచిత ఆటో సర్వీస్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సమాజంలో మహిళల స్వావలంబనకు,వారి నిత్య జీవిత ప్రయాణ అవసరాలకు ఇలాంటి ఉచిత సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని హర్షం వ్యక్తం చేశారు.ఎన్నికల వేళ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన కోల భవాని అరుణ్ ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.తమకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం పట్ల గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విశేష కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పేరుకుపోయిన చెత్త చెదారం

-కంపు కొడుతున్న కాలనీలు -అధికారులను నిలదీసిన ప్రజలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ప్రజా పాలన గాడి తప్పింది. కనీస సౌకర్యాలు ప్రజలకు కల్పించాల్సిన పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. పారిశుద్ధం, మురికి కాలువల శుభ్రత, మురుగు నీరు అంతా రోడ్డుపై కి రావడంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మల్కపే టగ్రామంలో గత మూడు నెలలుగా పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించకపోవడం, పేరుకుపోయిన మురుగునీటితో కాలనీలు కంపుకుండడంతో అధికారులపై గ్రామస్తులు అగ్రహించారు. మల్కపేటలో ప్రజాపాలన ప్రభుత్వంలో 99రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభ



నిర్వహించగా అధికారులను ప్రశ్నలతో హోరెత్తించారు. కాలనీల పరిశీలనకు వెళ్లిన గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారులను నిలదీశారు. కాలనీల్లో చెత్త చెదారంతో అవస్థలు పడుతున్నామని, ఏవ్వరు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. చిన్నపాటి వర్షానికే రోడ్లపై మురుగు నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. కాలనీలలోని సమస్యలు అధికారులకు పట్టవుకానీ అభివృద్ధి పేరిట ఇదిచేశాం, అదిచేశాం అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. క్షేత్రస్థాయిలో ఉండి వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేదంటే గ్రామానికి వచ్చే అధికారులను అడ్డుకుంటామని అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసమస్యలను పట్టించుకోని అధికారులపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ బదిలీ

కమలాపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె.శ్రీధర్ బదిలీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆయనను కమలాపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ బదిలీలు 2026 లో భాగంగా ఆన్‌లైన్ వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ ద్వారా ఈ బదిలీ, పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ బదిలీ ఉత్తర్వులు అందిన వెంటనే జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ సరికొత్త నియామక స్థానంలో విధుల్లో చేరాలని ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు ఆదేశించారు. బదిలీ అయిన అధికారిని విధుల్లో చేర్చుకుని, ఆ జాయినింగ్ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ బదిలీకి ఎలాంటి టీటీఏ వర్తించదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

కాగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెం డెంట్‌గా డాక్టర్ కె.శ్రీధర్ ఇక్కడ గత రెండున్నర సంవత్సరాలుగా విధులు నిర్వహించారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణతో పెద్దపల్లి ఆసుపత్రి వైద్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. అనేక క్లిష్టతరమైన శస్త్రచికిత్సలను ఆయన నేతృత్వంలో వైద్య బృందాలు నిర్వహించి పెద్దపల్లి ఆసుపత్రి మంచి పేరును గడించారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అరుదైన ఘనతను సైతం ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో చాటింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక పురస్కారాల్లో ఏకంగా 4 అవార్డులను కైవసం చేసుకుని ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ కె.శ్రీధర్ రాష్ట్రంలోనే పెద్దపల్లి అగ్రస్థానంలో నిలిపారు. ఆయన బదిలీతో పెద్దపల్లి ప్రాంత పరిధిలో రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజల్లో కొంత అసంతృప్తి చెందారు.

చెరువులు, కుంటలకు హద్దులు కేటాయించాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా జగిత్యాల అర్బన్ మరియు రూరల్ మండల పరిధిలో చెరువులు కుంటలు హద్దులు నిర్ణయించడంతోపాటు ఆక్రమణలు తొలగించు నిమిత్తం చర్యలు చేపట్టాలని మాజీ మంత్రివర్యులు బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి ఆర్డీవో కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి యందు ఆర్డిఓ మధు సుధన్ కి వినతిపత్రం సమర్పించారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ...చెరువులు కుంటలు ప్రధానమైన అంశం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెరువులు కుంటలు ఎక్కడ ఆక్రమణకు గురైన కానీ ఆక్రమణలను తొలగింప చేసి చెరువులను పునరుద్దింపజేయడం ప్రభుత్వ బాధ్యతగా పేర్కొన్నారుజగిత్యాల జిల్లా వచ్చేసరికి మోతే చెరువు కానీ ముప్పారపు చెరువు గాని జగిత్యాల పట్టణ సరిహద్దులో ఉన్నాయి సరిహద్దుల్లో ఉండడంతోని పూర్తిగా ఆక్రమణకు గురవుతున్నాయిచెరువులను మట్టితో నింపేయడంతో నీటి నిల్వ సామర్థం తగ్గిపోతుంది భూగర్భ జలాలు ఎండిపోతున్నాయి దీనితో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చేపల వృత్తిలో ఉన్న మత్స్య కార్మికులు వారి వృత్తి ఆటంకం ఏర్పడుతుందిమోతే ముప్పారపు చెరువు సంబంధించి పలు పర్యాయాలు జిల్లా కలెక్టర్‌కు రెవెన్యూ అధికారులకు ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది



బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు . గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత స్థానం

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి,ప్రభాతవార్త:



అధికారం కోసం కొందరు పార్టీలు మారుతుంటారని, అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత స్థానం లభిస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, విస్తృతస్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొప్పులేశ్వర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందకూడదని,కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకుల పై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గంలో కొందరు పోలీసులు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. రెండున్నర ఏళ్లలో బారాస అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోల విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ మూల విజయ రెడ్డి, బారాస నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఓరుగంటి రమణరావు, హరి చరణ్ రావు, మాధవరావు, సంగి సత్తమ్మ,అయ్యోరి రాజేష్, బండారి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి నూతన సూపరింటెండెంట్

-బాధ్యతలు చేపట్టిన డాక్టర్ హిమబిందు సింగ్



గోదావరిఖని ,ప్రభాతవార్త: గోదావరిఖని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ హిమబిందు సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేసిన ఆమె పరిపాలనా నైపుణ్యం, క్రమశిక్షణతో కూడిన సేవా దృక్పథంతో గుర్తింపు పొందారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు పారదర్శక పరిపాలనకు ప్రాధాన్యతనిచ్చే అధికారిగా ఆమెకు మంచి పేరు ఉంది. అక్రమాలు, అవినీతిపై రాజీలేని వైఖరిని అవలంబిస్తూ విధులు నిర్వహించిన డాక్టర్ హిమబిందు సింగ్ గోదావరిఖని ప్రభుత్వాసుపత్రి బాధ్యతలు చేపట్టడం పట్ల వైద్య వర్గాలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తపల్లిలో ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కరీంనగర్‌కు చెందిన మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ రోగులకు బిపి, ఈసిజి షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 150 మంది రోగులకు పరీక్షలు నిర్వహించగా ఇబ్బంది ఎక్కువగా ఉన్న వారికి వైద్య పరీక్షల కోసం కరీంనగర్‌కు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు రాజమ్మ, కనుకుంట్ల లక్ష్మీ, తాటిపాముల స్వరూప నర్సయ్య, మెడికవర్ సెంట్రల్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, క్యాంప్ కోఆర్డినేటర్ వి. శ్రీకాంత్, సంజీవ్, వివోఏ కలవేన తిరుమల, సానవేన సంధ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డ్ వెంకటయ్యకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:పోలీస్ శాఖలో హోం గార్డ్‌గా గత 34 సంవత్సరాలుగా అంకితభావంతో విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన వెంకటయ్య కి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో నిబద్ధతతో సేవలందించి అందరి మన్ననలు పొందిన వెంకటయ్య కి ఎస్పీ అశోక్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పదవీవిరమణ అనంతరం ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని సూచించారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు.

ఆదర్శ కార్యదర్శి ఆదిత్య రాజ్‌కు తాళ్ల ధర్మారం గ్రామస్థుల ఘన సన్మానం

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం సేవలందించి, బదిలీపై వెళ్తున్న ఆదిత్య రాజ్‌ను గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు , అధికారులు అత్యంత ఘనంగా సన్మానించారు. గత ఏడేళ్లుగా తాళ్ల ధర్మారం గ్రామంలో నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ, గ్రామాభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా గ్రామస్థులు ఎంతో కృతజ్ఞతతో గుర్తు చేసుకున్నారు. విధుల నిర్వహణలో భాగంగా ఆదిత్య రాజ్ తాళ్ల ధర్మారం గ్రామం నుండి బదిలీపై వెళ్తుండటాన్ని జీర్ణించుకోలేక గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. ఒక ప్రభుత్వ అధికారి బదిలీ అవుతుంటే గ్రామమంతా తరలివచ్చి భావోద్వేగానికి గురికావడం ఆయనపై ఉన్న ప్రజాభిమానానికి అద్దం పడుతోంది. ఇలాంటి ఉత్తమ అధికారి తమ గ్రామం నుండి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. గత 7 సంవత్సరాలుగా గ్రామంలో కులమతాలకు, వర్గాలకు అతీతంగా, ముఖ్యంగా బలహీన వర్గాల పట్ల, పేద ప్రజల పట్ల ఆదిత్య రాజ్ ఎంతో ఆదరణతో మెలిగారని గ్రామస్థులు కొనియాడారు. తాళ్ల ధర్మారం గ్రామానికి ఆయన చేసిన అద్భుత సేవలు గ్రామ చరిత్రలో నిలిచిపోతాయని, ప్రజల హృదయాల్లో ఆయన ఎప్పటికీ మర్చిపోలేని స్థానాన్ని సంపాదించుకున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో,ప్రముఖులు, యువకులు, మహిళలు మరియు వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అబ్బాపూర్‌లో గ్రామసభ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో సోమవారం రైతు వేదికలో గ్రామసభ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో రెవెన్యూ,విద్యుత్,అగ్రికల్చర్, వైద్య ఆరోగ్య సంబంధించిన సమాచారాన్ని పలు శాఖల అధికారులు వివరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారిని ఏవో మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావం పై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు నష్టపోకుండా స్వల్పకాలిక రకాలు అపరాల పంటల సాగు పై అవగాహన కల్పించారు.అలాగే రెవెన్యూపరంగా జిపిఓ రవీందర్ భూ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు.ఎంపీఓ తడి,పొడి చెత్త వేరు చేసి జిపి సిబ్బందికి అందించాలని అవగాహన కల్పించారు.ఆరోగ్యపరంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రతి ఒక్కరూ సుచి శుభ్రతను పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ అమరాజి మమత,ఎంపీఓ శేషయ్య సూరి,మిషన్ భగీరథ ఏఈ శివకుమార్,కరెంట్ ఏఈ హరీష్,నీటిపారుదల శాఖ ఏఈ అమర్,మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష,జిపిఓ రవీందర్,పంచాయతీ కార్యదర్శి మోహి మెన్,వార్డు సభ్యులు రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అడవుల ప్రాధాన్యాన్ని విద్యార్థులు గుర్తించి ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలి

జిల్లా అటవీ రేంజ్ అధికారి టి.సతీష్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు, క్లీనింగ్ ప్రోగ్రామ్, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు జిల్లా అటవీ రేంజ్ అధికారి టి.సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అంతర్గం మండలం, కుందన్‌పల్లి గ్రామంలోని అర్బన్ ఫారెస్ట్ పార్కులో గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్వహణలో భాగంగా క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే, మంథని రేంజ్ కార్యాలయ ప్రాంగణంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించి, కార్యాలయ రికార్డులను పద్ధతిగా అమర్చారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు"పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యం" అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు అడవుల వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవుల కీలక పాత్ర, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో అటవీ సంపద ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రకృతి పట్ల బాధ్యతగా ఉండాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారులు, తిరుపతి, కొమురయ్య , నరేష్, మంథని అటవీ శాఖ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్

అధ్యక్షులుగా లంక రామచంద్రిక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.

కరీంనగర్ జిల్లాలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం సోమవారం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి గొరై లక్ష్మక్క మరియు రాష్ట్ర సహాయ కార్యదర్శి బొగ్గుల జమున ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా లో నూతనకమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కమిటీ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి సలహాదారులుగా సంగెం లక్ష్మణరావు గారిని మరియు జేసీ చైర్మన్ బొగ్గుల మల్లేషమును ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా లంక రామచంద్రిక కోశాధికారిగా ముదుసాని లత ప్రధాన కార్యదర్శిగా మంజుల ఉప అధ్యక్షులుగా పుష్ప వసంత మానస జిల్లాసహాయ కార్యదర్శులుగా మమత లత అశ్లేష రాజేశ్వరి మానస రేవతి లక్ష్మీ శోభ సునీత ఎన్నుకోవడం జరిగింది .

ప్రజా భాగస్వామ్యంతోనే సంక్షేమ పథకాల ఫలాలు అందాలి

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో డిప్యూటీ మేయర్ ఎల్లయ్య

గోదావరిఖని ,ప్రభాతవార్త:



కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఆర్సీలు సమన్వయంతో పనిచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని రామగుండం నగర డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య అన్నారు.రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 1, 2, 3, 4, 24 నుంచి 34వ డివిజన్లకు సంబంధించిన క్లస్టర్ స్థాయి వార్డు సభను సోమవారం ఎన్టీపీసీ పీటీఎస్‌లోని కాకతీయ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులకు వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు.స్వచ్ఛ రామగుండం లక్ష్యంగా ఎమ్మెల్యే, మేయర్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు వార్డు బాట పట్టి పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. గత రెండు నెలలుగా ఉదయం వేళల్లో వార్డుల్లో పర్యటిస్తూ పరిశుభ్రత చర్యలను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. రానున్న వర్షాకాలంలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. సెల్‌ఫోన్‌ల ప్రభావంతో పిల్లలు వ్యసనాలకు గురై దారి తప్పే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు వారి కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ రుతుపవనాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు. వరద నీరు నిల్వ కాకుండా కాలువల్లో పూడిక తొలగింపు, రోడ్లపై గుంతల పూడ్చివేత, శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపు వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులు, అంటువ్యాధుల నివారణ చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల మేరకు తడి, పొడి, శానిటరీ, ఎలక్ట్రానిక్ చెత్తను వేర్వేరుగా విభజించి అందించాలని ప్రజలకు సూచించారు. ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను జూన్ 15లోగా పూర్తి చేయాలని తెలిపారు. భూగర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంతల నిర్మాణం, వనమహోత్సవం కోసం మొక్కల నాటేందుకు అనువైన ప్రదేశాల గుర్తింపు జరుగుతోందన్నారు.సభలో ఏసీపీ ముడుత రమేష్ ,అరైవ్ అలైవ్ కార్యక్రమం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. డీసీపీ రాంరెడ్డి మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. ఎంఆర్వో రవీందర్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించగా, వైద్యాధికారి అతుల్య అంటువ్యాధుల నివారణ చర్యలను వివరించారు. ఐసీడీఎస్ సీడీపీవో ఆలేఖ్య పటేల్ అంగన్‌వాడీ సేవలపై వివరించారు.కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమిషనర్ సంపత్, ఏసీపీ శ్రీహరి, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం నల్ల పోచమ్మ వాడకు చెందిన ఎం.డి.శాబాన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఆరఓ తెలిపారు. గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన బి.శంకర్ తనకు దివ్యాంగుల ఫోటోలు వీల్ చైర్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఓ కుశ రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన రవికుమార్ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న వాచ్మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.